# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

తెలంగాణ సంపుటి :02 సంచిక :159 పేజీలు ఎడిటర్ వి.శ్రీనివాసరావు శుక్రవారం 29 ఆగస్టు 2025






## భారీ వర్షాలు,వరదలు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# ఏరియల్ సర్వే

**-వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు విహంగ వీక్షణం**

**-ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించిన ముఖ్యమంత్రి**

**-వరద ప్రవాహాన్ని పరిశీలించిన రేవంత్ రెడ్డి**

తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించారు. వర్షాల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి ముఖ్యమంత్రి స్వయంగా విహంగ వీక్షణం ద్వారా పరిస్థితిని సమీక్షించారు. ఏరియల్ సర్వే అనంతరం ఆయన ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించి, వరద ప్రవాహాన్ని పరిశీలించారు.

**భద్రాచలం వద్ద పెరుగుతున్న నీటిమట్టం**

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. బుధవారం వరకు తగ్గుతూ వచ్చిన గోదావరి నీటిమట్టం ఈరోజు ఉదయం నుంచి వేగంగా పెరుగుతోంది. ఉదయం 10 గంటలకు గోదావరి నీటిమట్టం 37 అడుగులకు చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటి వల్ల ఇంకా నీటిమట్టం పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. చర్ల మండలంలోని తాలిపేరు జలాశయంలోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది.

## ఏపీ లిక్కర్ స్కామ్ కేసు...

## ఒకరికి ఊరట... ఇద్దరికి నిరాశ

లరాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ముగ్గురు వ్యక్తులు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లపై విజయవాడ ఏసీబీ కోర్టు ఈరోజు మిశ్రమ తీర్పు వెలువరించింది. ఒక నిందితుడికి ఊరట కల్పిస్తూ బెయిల్ మంజూరు చేయగా, మరో ఇద్దరి అభ్యర్థనలను తోసిపుచ్చింది. లవివరాల్లోకి వెళితే, గత జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కాంలో నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న పైలా దిలీప్, రాజ్ కేసిరెడ్డి, సజ్జల శ్రీధర్ బెయిల్ కోసం ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం, రాజ్ కేసిరెడ్డికి వ్యక్తిగత సహాయకుడిగా (పీఏ) పనిచేసిన పైలా దిలీప్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.అయితే, ఇదే కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న రాజ్ కేసిరెడ్డి, సజ్జల శ్రీధర్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను మాత్రం న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో వారు మరికొంత కాలం జైలులోనే ఉండాల్సి ఉంటుంది. ఈ తీర్పుతో ఒకరికి ఉపశమనం లభించగా, మిగిలిన ఇద్దరికీ నిరాశే ఎదురైంది. ప్రస్తుతం ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతుండగా, కోర్టు తాజా ఆదేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.



## మోదీ కూడా ఓట్ల దొంగతనానికి పాల్పడ్డారు : రాహుల్ గాంధీ

**బీహార్‌లో రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర'**



ఎన్నికల సంఘం, బీజేపీ కుమ్మక్కై ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, 'ఓట్ చోర్- గద్దీ ఛోడ్' అనే నినాదంతో ఆయన చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో భాగంగా ఈరోజు సీతామఢీలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితా నుంచి సుమారు 65 లక్షల మంది పేర్లను అక్రమంగా తొలగించారని, ఇది ఓట్ల దొంగతనం కిందకే వస్తుందని ఆయన మండిపడ్డారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి ఓట్లను దొంగిలిస్తున్నాయి. గతంలో మహారాష్ట్ర, హరియాణా, కర్ణాటకలోనూ ఇదే విధంగా చేశారు. ఇప్పుడు బిహార్ వంతు వచ్చింది. కానీ, బిహార్ ప్రజలు తమ ఓట్లను దొంగిలించడానికి అంగీకరించరు" అని హెచ్చరించారు. తొలగించిన ఓట్లలో ఎక్కువ శాతం బడుగు, బలహీన వర్గాలకు చెందినవేనని ఆయన ఆరోపించారు. ఓట్ల చోరీకి సంబంధించి రాబోయే రోజుల్లో మరిన్ని ఆధారాలు బయటపెడతానని రాహుల్ స్పష్టం చేశారు.కొంతమంది పారిశ్రామికవేత్తలకు లబ్ధి చేకూర్చేందుకే బీజేపీ ప్రజల ఓటు హక్కును కాలరాస్తోందని ఆయన విమర్శించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కూడా దొంగిలించిన ఓట్లతోనే ఏర్పడిందని, ప్రధాని సైతం ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని సంచలన ఆరోపణలు చేశారు. యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ స్థానిక సీతాదేవి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ నెల 17న ప్రారంభమైన 'ఓటర్ అధికార్ యాత్ర' 16 రోజుల పాటు 1300 కిలోమీటర్ల మేర కొనసాగనుంది. వచ్చే నెల 1న పట్నాలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభతో ఈ యాత్ర ముగియనుంది

## ఈ సమయంలో ఒలింపిక్స్ క్రీడల గురించి

# సమీక్ష చేస్తారా?:

## రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రజలు భారీ వర్షాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, ముఖ్యమంత్రి మాత్రం పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. రోమ్ నగరం అగ్నికి ఆహుతవుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించిన చందంగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు.భారీ వర్షాల కారణంగా కామారెడ్డి పట్టణానికి రోడ్డు మార్గాలన్నీ మూసుకుపోయి, బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఇటువంటి కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం ఆదుకోవాల్సింది పోయి, ఇతర అంశాలపై దృష్టి పెట్టడం దారుణమని అన్నారు.

రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినా, ప్రభుత్వంలో మాత్రం ఎలాంటి చలనం లేదని కేటీఆర్ ఆరోపించారు. క్లిష్ట సమయంలో ప్రజల సమస్యలను పరిష్కరించడం విస్మరించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒలింపిక్స్ నిర్వహణ, మూసీ నది సుందరీకరణ వంటి అంశాలపై సమావేశాలు నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, వర్ష ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలని, రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## వరదలతో ప్రజల ప్రాణాలు పోతుంటే రేవంత్ రివ్యూలతో కాలక్షేపం చేస్తున్నారు

రాష్ట్రంలో వరదలతో ప్రజల ప్రాణాలు పోతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షల పేరుతో కాలక్షేపం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టుగా" సీఎం తీరు ఉందని ఆయన ఘాటుగా విమర్శించారు. ఒకవైపు ప్రజలు వరదల్లో చిక్కుకొని ప్రాణాలు కోల్పోతుంటే, సీఎం మాత్రం మూసీ సుందరీకరణ, ఒలింపిక్స్ నిర్వహణపై సమీక్షలు చేయడం దారుణమని అన్నారు.

మెదక్ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో బీఆర్ఎస్ బృందంతో కలిసి పర్యటించిన హరీశ్ రావు, రాజాపేట గ్రామంలో వరద నీటిలో కొట్టుకుపోయి మరణించిన సత్యం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఇద్దరు అమాయకులు చనిపోయారని ఆరోపించారు. "రాజాపేటలో వరద ఉధృతికి ఇద్దరు వ్యక్తులు కరెంట్ స్తంభం ఎక్కి ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రయత్నించారు. దాదాపు నాలుగు గంటల పాటు సహాయం కోసం ఎదురుచూశారు. ఈ విషయం గురించి జిల్లా కలెక్టర్‌కు, ఇతర అధికారులకు సమాచారం ఇచ్చినా ఎవరూ స్పందించలేదు. చివరకు ఆ స్తంభం కూడా కొట్టుకుపోవడంతో వారు ప్రాణాలు విడిచారు" అని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.అత్యవసరాలకు వాడాల్సిన హెలికాప్టర్‌ను పంపి ఉంటే వారి ప్రాణాలు దక్కేవని, కానీ ప్రభుత్వం ఆ పని చేయలేదని ఆయన అన్నారు. ఒక మంత్రి హెలికాప్టర్లను అత్యవసరాలకు మాత్రమే వాడాలని చెబుతారని, కానీ అధికార పార్టీ నేతలు మాత్రం పెళ్లిళ్లకు, బీహార్ రాజకీయాలకు వాటిని వాడుతున్నారని విమర్శించారు. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమేనని స్పష్టం చేశారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు కనీసం తాగడానికి నీరు లేక వర్షపు నీటినే తాగుతున్నారని, ధూప్ సింగ్ తాండా లాంటి అనేక గ్రామాలు సహాయం కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మరణించిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని, నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ. 25 వేల పరిహారం ఇవ్వాలని కోరారు.





## తెలంగాణలోని ఆ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు..

## రెడ్ అలర్ట్ జారీ

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నేడు అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వెల్లడించింది.ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఉమ్మడి కరీంనగర్, మెదక్, వికారాబాద్ జిల్లాలకు అతి భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది. ఈ ఐదు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు వెల్లడించింది. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## పాత చెరువు తూముకు మరమ్మతులు చేయాలి

### -నిండుకుండల పాత చెరువు కూలిన తూము



పాపన్నపేట ఆగస్టు 28 (శుభోదయం న్యూస్): పాపన్నపేట మండలంలోనీ పాత చెరువు తూముకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని పాపన్నపేట గ్రామస్తులు ఆవేదన వ్యక్తం రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తు అధికారులను డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో ఆయకట్టుగల చెరువుల మరమ్మతుల కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సక్రమంగా వినియోగించి ఉంటే ప్రస్తుతం కురిసిన వర్షాలకు చెరువుల తూములు లీకై నీరు వృథాగా పోయే పరిస్థితి ఉందేదికాదన్నారు. అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై తూ.తూ. మంత్రంగా పనులను చేపట్టి కోట్లాది రూపాయలను దోచుకున్నారని ఆరోపించారు. అందు ఫలితమే పాత చెరువు తూము లీకేజీ అయి నీరు వృథాగా పోతుందన్నారు. ఇటీవల కురిసిన వర్షానికి చెరువులకు, కుంటలకు నీరు పుష్కలంగా చేరుతున్నప్పటికీ తూము లీకేజీతో నీరు వృథాగా పోతుంటే రైతుల ఆవేదన చెప్పుకోలేనిదన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి చెరువు తూము లీకేజీని అరికట్టాలన్నారు.

## ఏపీలోని అంతర్జాతీయ క్రీడాకారులకు గుడ్ న్యూస్

చాలాకాలంగా ఎదురుచూస్తున్న బకాయిలు విడుదల కావడంతో క్రీడాకారులకు పెద్ద ఊరట లభించినట్లయింది. ఈ నిర్ణయంపై స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఛైర్మన్ రవినాయుడు హర్షం వ్యక్తం చేశారు. క్రీడలు, క్రీడాకారుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఈ చర్య నిదర్శనమని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడాకారులు ఈ వార్తతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా క్రీడాకారుల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డికి రవినాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ మద్దతుతో క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.



## భారీ వర్షానికి కూలిన ఇల్లు

పాపన్నపేట ఆగస్టు 28 (శుభోదయం న్యూస్):
నివాస ఇండ్లు పాక్షికంగా కూలిపోగా, మండల అధికారులు ఆ ఇళ్లను పరిశీలించి వారికి ఇతర ఇళ్లలో ప్రభుత్వ ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలి.పాపన్నపేట మండలంలో పలు గ్రామాలలో తమ్మాయపల్లి పోచయ్య పాత లింగయ్య పల్లి, మిద్దెల నరసింహులు గాంధార్ పల్లి,నివాస ఇండ్లు పాక్షికంగా కూలిపోగా, మండల అధికారులు ఆ ఇళ్లను పరిశీలించి వారికి ఇతర ఇళ్లలో, ప్రభుత్వ పాఠశాల అంగన్వాడి కేంద్రాలలో ఉండే విధంగా చర్యలు చేపట్టాలి. వారికి చెందిన ఇళ్లలో నిత్యావసర సరుకులు, వస్తువులు నాశనం అయినట్లు తెలిపారు. దీంతో వారికి ప్రభుత్వం నష్టపోయిన బాధితులకు నష్ట పరిహారం అందించేందుకు కృషి చేయాలని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థకు నూతన చైర్మన్ ప్రమాణ స్వీకారం

నెల్లూరు జిల్లా ప్రతినిధి శ్రీనివాసులు (శుభోదయం న్యూస్): సైదాపురంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థకు నూతన చైర్మన్గా అమ్మినేని సుబ్రమణ్యం నాయుడిని మరియు డైరెక్టర్ ను ఎమ్మెల్యే కురగొండ్ల రామకృష్ణ గారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ సొసైటీలో ఉన్న 1858 మంది రైతులు బ్యాంక్ సేవలను సకాలంలో ఉపయోగించుకొని లబ్ధి పొంది పంట చేతికి రాగానే తిరిగి రుణాలు చెల్లించి బ్యాంకు సేవలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని కోరినారు మరియు సైదాపూర్ నుంచి దేగపూడి దాకా ఉన్న రోడ్లు అధ్వానంగా ఉన్నాయని తొందరలోనే రోడ్డు పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చినాడు ఒక లారీకి ఇరవై టన్నులు పరిమితమైతే 40 టన్నులు ఓవర్ లోడ్ చేసుకొని రావడం వలన రోడ్లు పాడవుతున్నాయని త్వరలో మైనింగ్ వారిని పిలిపించి ఈ సమస్యకు పరిష్కారాన్ని చేస్తానని కురగొండ్ల రామకృష్ణ తెలియజేయడం జరిగింది.



## మంకొల్లు తమ్మిలేరుకు వరద ఉద్ధృతి



చాట్రాయి మండలం, (శుభోదయం న్యూస్) రిపోర్టర్ – చంద్రశేఖర్: తెలంగాణలోనివేంసూరు, అశ్వరావుపేట, సత్తుపల్లి మండలాల్లో గత రాత్రి నుంచి కురు స్తున్న భారీ వర్షాల కారణంగా తమ్మిలేరు నదికి వరద ఉద్ధృతి పెరిగింది. ఈ వరదతో చాట్రాయి మండలం చిన్నంపేట, చింతల పూడి మండలం శివ పురం గ్రామాల మధ్య ఉన్న కాజ్వేపై నీటిమట్టం ప్రమాద కరంగా పెరుగుతోంది. ప్రస్తుతం 500 క్యూసె క్కుల ఇన్ఫ్లో వస్తున్నట్లు ఏఈ లాజరుబాబు తెలిపారు. ఈ పరిస్థితిని అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు.

## బీర్కూర్ లో రోడ్డు పైనుండి ప్రవహిస్తున్న వరద నీరు.



బీర్కూర్,మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలో కురుస్తున్న భారీ వర్షానికి చెరువులు నిండి రోడ్ల పైనుండి ప్రవహిస్తున్న నీటిని పరిశీలించిన అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు. గురువారం కురిసిన భారీ వర్షానికి బీర్కూర్ పట్టణ ప్రాంతాలో సాయిలు టీ పాయింట్ వద్ద నీటి ప్రవాహం ఎక్కువ కావడం తో రోడ్డు పైన నుండి నీరు ప్రవహిస్తున్న ప్రాంతాన్ని ఎమ్మార్వో భుజంగరావ్, సెక్రటరీ గంగారం,నాయకులు మాజీ ఎంపీపీ రఘు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్,బస్వరాజ్ పటేల్,యామ రాములు, పోచారం భాస్కర్ రెడ్డి అభిమానులు ఆవరి ప్రవీణ్,మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు చేపట్టిన కార్పొరేటర్ ముద్దం

తెలంగాణ స్టేట్ బ్యూరో దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), ఆగస్ట్ 28: శ్రీ విగ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. ఓల్డ్ బోయిన్ పల్లి కుమ్మరబస్తీలోని శ్రీ మల్లికార్జున యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడి, అంజయ్య నగర్, ఎస్సీ బస్తి లలో, ఏర్పాటుచేసిన గణనాథుడికి రెండో రోజు పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరయ్యారు. నిర్వాకులు నిఖిల్ యాదవ్, మాధవరెడ్డి, సాయి, హనుమంత్, ముఖేష్, ప్రసాద్, శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ను ఘనంగా సన్మానించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి నష్టం వాటిలోద్దని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేపట్టారు. వేణుగోపాల్ కుటుంబ సభ్యులు గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడు మట్టి శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, బోయిన్ పల్లి రిటైల్ మార్కెట్ చైర్మన్ మక్కల సత్యనారాయణ, కుమ్మరి బాలరాజు, పిట్ల రాజు ముదిరాజ్, కుమ్మర రాజు, రాజు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్, మోహన్, స్థానిక నాయకులు స్థానిక నాయకులు హనుమంత్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వేణుగోపాల్, మధుసూదన్ రెడ్డి, స్థానిక మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వర్షాలకు కూలిన భవనం తప్పిన ప్రమాదం

రామకుప్పం ఆగస్టు 28
ఇటీవల కురిసిన వర్షాలకు పైకప్పు ఇంటి గోడలు నాని ఒక్కసారిగా రాతిబండలతో నిర్మించిన ఇల్లు కూలిపోయిన సంఘటన రామకుప్పంలో బుధవారం రాత్రి చోటుచేసుకోండి బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి రామ్ కుప్పంలోని బైపాస్ నందు నివసిస్తున్న ఆనంద్ రెడ్డి అతను భార్య లు ఉన్నారు వీడు నివసిస్తున్న ఇంటి పైకప్పు తరచూ వర్షానికి మీరు ఇంటిలో జైలమయం అయ్యేది ఇంటిలో నివసించడం సాధ్యం కాక పక్కనే ఉన్న ఓ అద్దే భవనంలోకి కాపురాన్ని మార్చారు ప్రమాదవశాత్తు వీరు ఇంటిని కాళీ చేసిన వారం రోజులని ఇల్లు ఒక్కసారిగా కూలిపోవడంతో వారు ప్రాణాలను బిగి పెట్టుకున్నారు జరిగినది జరిగి ఉంటే రెండు ప్రాణాలు గాలిలో కలిసిపోయేదని ఊపిరి పీల్చుకున్నారు ఈ సంఘటనతో సుమారు నాలుగు లక్షల రూపాయలు ఆస్తి నష్టం సంబంధించినవి తమకు ప్రభుత్వం స్పందించి ఆర్థిక సాయంతో పాటు ప్రభుత్వ పక్కా గృహాన్ని మంజూరు చేయాలని వాడుకోరారు

## ఘనంగా వినాయక చవితి పండుగ

రాము కుప్పం ఆగస్టు 28
రామ్ కుప్పం మండలంలో వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు మండలంలోని వీరి వీధిలో ఒక్కో విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు విద్యుత్ దీపాలంకరణ డీజే పాటలతో ప్రత్యేక ఆకర్షణీయంగా రూపుదిద్దారు సుమారు వారం రోజులు పాటు ఏర్పాటుచేసిన విగ్రహాలకు ప్రతిరోజు వివిధ సాంస్కృతి కార్యక్రమాలతో పాటు పాటికచేరి ఇతర ఆట పోటీలో నిర్వహించి బహుమతుల ప్రధానం చేస్తుంటారు విగ్రహాలను ఏర్పాటు చేసిన అనంతరం యువత ఫోటో పోటీగా పండుగను ఘనంగా జరుపుకోవడం విశేషం ఇదిలా ఉండగా రామకుప్పంలోని శివాజీ నగర్ కాలనీలో అతి పెద్ద విగ్రహం ఏర్పాటు చేసి భక్తులను ఆకట్టుకుంది



## ధ్వజారోహణముతో ప్రారంభమైన కాణిపాకం ఆలయ బ్రహ్మోత్సవాలు

ఐరాల కాణిపాకం ఆగస్టు 28
పూతలపట్టు నియోజకవర్గం, స్వయంభు కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం ధ్వజారోహణముతో ప్రారంభమైన కాణిపాకం ఆలయ బ్రహ్మోత్సవాలు. ఆగమ శాస్త్ర ప్రకారం ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు తొమ్మిది రోజులు పాటు ఆలయ అధికారులచే అత్యంత వైభవముగా నిర్వహిస్తారు. సెప్టెంబర్ నెల 5వ తేదీ ధ్వజ అవరోహణంతో ఆలయ బ్రహ్మోత్సవాలు ముగిస్తాయి. అనంతరంసెప్టెంబర్ 6వ తేదీ నుండి ప్రత్యేక ఉత్సవాలు ప్రారంభమవుతాయి.ఈ సందర్భంగా సిద్ధి బుద్ధి వినాయక స్వామి ఉత్సవ మూర్తులకు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పెంచల కిషోర్, ఏఈఓ రవి రవీంద్రబాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ, దేవస్థానం అర్చకులు, ఉభయ దారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ మంత్రివర్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి గారిని కలుసుకుని బాసటగా నిలచిన గిద్దంటి రమణయ్య జస్వంత్.

### - మేము మీకు అండగా ఉంటాం.

మనుబోలు. 28.8.2025( నెల్లూరు జిల్లా వైకాపా అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు కాకాని గోవర్ధన్ రెడ్డిని వైకాపా నాయకులు తండ్రి కొడుకులు గిద్దంటి రమణయ్య గిద్దంటి జస్వంత్ గురు వారం ఉదయం నెల్లూరులో ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు బాసట గా నిలుస్తామని అధైర్య పడవద్దు అని మీకు అండగా మేము ఉంటామని రమణయ్య కాకానికి తన మద్దతు ప్రకటించారు. 2029 సంవత్సరంలో వైకాపా అధికారంలోకి వచ్చి మళ్లీ మీకు పూర్వ వైభవం ఉంటుందని భరోసా ఇచ్చారు. తన ఇంటికి వచ్చి తనకు బాసటగా నిలిచిన వారికి కాకాని ధన్యవాదాలు చెప్పారు.

## కృష్ణమ్మ జల హారతికి తరలి రండి.

### -ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు.

కుప్పం,ఆగస్టు 28 శనివారం పరమ సముద్రం చెరువు వద్ద కృష్ణమ్మకు జల హారతి కార్యక్రమం జరుగుతుందని కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. శ్రీశైలం నుండి కుప్పంకు హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణమ్మ జలాలు చేరుకుందని, పరమ సముద్రం వద్ద ఈ నెల 30వ తేదీ ఉదయం 10 గంటలకు కృష్ణమ్మకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు ఆధ్వర్యంలో జల హారతి కార్యక్రమం జరుగుతుందని కరపత్రంలో వివరించారు. కుప్పం, గుడిపల్లి, శాంతిపురం, రామకుప్పం, కుప్పం అర్బన్ పరిధిలోని ఇంటింటా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విశేష కృషి ఫలితంగా కుప్పం నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయిన హంద్రీనీవా సాకారమైందని, పవిత్ర కృష్ణా జలాల రాకను పురస్కరించుకొని పరమ సముద్రం చెరువు వద్ద ముఖ్యమంత్రి దంపతులు జల హారతి ఇస్తున్నారని కరపత్రంలో వివరించారు. మన భవితకు బంగారు బాటలు వేయనున్న ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ ప్రజలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుతూ స్వాగతం సుస్వాగతం పలికారు.

## 29,30 తేదీలలో ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పం పర్యటన ఖరారు.

### - 29 న కడా సలహా మండలి సమావేశం నిర్వహణ.

### - 30 న కృష్ణమ్మకు జలహారతి, పలు పరిశ్రమలకు ఎంవోయూలు.

కుప్పం,ఆగస్టు 28 : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 29, 30వ తేదీలలో కుప్పం నియోజకవర్గ పర్యటన ఖరారు అయ్యింది. 29 తేదీ శుక్రవారం హెలిక్యాప్టర్లో సాయంత్రం 6:30 గంటలకు శాంతిపురం మండలం తుమ్మిశి వద్ద హెలిపాడ్ లో దిగుతారు. 6.40 గంటలకు కడపల్లి వద్ద సొంత ఇంటికి చేరుకుంటారు. 7.30 గంటల నుండి 8:30 గంటల వరకు ఇంటిలోనే కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ సలహా మండలి సమావేశంలో పాల్గొంటారు. పారిశ్రామిక వాడల ఏర్పాటు భూసేకరణ అంశాలపై చర్చిస్తారు. కుప్పంలో నూతన ఆర్టీసీ సముదాయ నిర్మాణం, ఔటర్ రింగ్ రోడ్, రహదారి విస్తరణ పనులు మున్సిపాలిటీ పరిధిలో పక్కాగృహాల మంజూరు వంటి ప్రధాన అంశాలపై చర్చలు జరుపుతారు. .11.20 గంటలకు పరమ సముద్రం చెరువు వద్దకు చేరుకుంటారు. 11.20.నుండి 11.50 వరకు కృష్ణమ్మ జల హారతి లో పాల్గొంటారు. పైలాన్ ఆవిష్కరిస్తారు. మహిళా శక్తి భవన్, మహిళా ఇండస్ట్రియల్ పార్క్ లకు ఫౌండేషన్ స్టోన్ వేస్తారు. 11.55 గంటలకు పరమ సముద్రం వద్ద హెచ్ ఎం ఎస్ ఎస్ కాలువను సందర్శిస్తారు. 11.55 నుండి 1.25 వరకు పబ్లిక్ మీటింగ్లో పాల్గొంటారు. 2.00 గంటల నుండి 3.45గంటల వరకు పలు కంపెనీలతో ఎంఓయూలు జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. 3.45 గంటలకు బయలుదేరి హైదరాబాదుకు వెళ్తారు.

# కరెంటు ఉద్యమంలో బషీర్ బాగ్ కాల్పుల్లో మృతి చెందిన మృతువీరులకు నివాళులు అర్పించిన: సిపిఐ

నంద్యాల ప్రతినిధి – సుధాకర్ (శుభోదయం న్యూస్): డోన్ పట్టణంలోని గాంధీ సర్కిల్ నందు సిపిఐ ఆధ్వర్యంలో బషీర్ బాగ్ పోలీసుల కాల్పులు మృతి చెందిన. కామ్రేడ్, విష్ణువర్ధన్ రెడ్డి, కామ్రేడ్ ,రామకృష్ణ కామ్రేడ్, బాలస్వామి , మృతుల వీరులకు సిపిఐ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్, ఎన్ రంగ నాయుడు, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను కదిలించిన చలో అసెంబ్లీ, విద్యుత్ ఉద్యమానికి ఆగస్టు 28, 2000 సంవత్సరం. నేటికీ 25 సంవత్సరాలు జరిగిందని, ఆ ఉద్యమంలో, 9 వామపక్షాలు , ఆధ్వర్యంలో బారికేడ్లు, ఫెన్సింగ్‌ను ఛేదించుకుంటూ ముందుకురుకుతున్న ఉద్యమకారులపై లాఠీలతో చెలరేగిన అశ్విక దళం ఒకపక్క, దూసుకొస్తున్న బాష్పవాయు గోళాలు, తూటాలకు నేలరాలుతున్న ఉద్యమకారులు మరోపక్క. యుద్ధ వాతావరణాన్ని తలపించిన బషీర్‌బాగ్ సాక్షిగా వామపక్ష కార్యకర్తలైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాల స్వాములను నాటి చంద్రబాబు ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని, ఆరోపించారు. వందల సంఖ్యలోబుల్లెట్‌గాయాలయ్యాయి. మరెందరో క్షతగాత్రులయ్యారు. ప్రపంచ బ్యాంకు సంస్కరణల మోజులో రాష్ట్రాన్ని ప్రమాదకరమైన ప్రయోగశాలగా మార్చిన పాలకులను ఒక అడుగు వెనక్కి వేయించిన ఆ ఉద్యమ స్ఫూర్తి రెండున్నర దశాబ్దాల తరువాత నేటికీ కొనసాగుతూనే ఉంది. అమరవీరుల జీవితం ఆదర్శప్రాయంగా నిలిచే ఉంది. అదే స్ఫూర్తితో విద్యుత్ సంస్కరణలు, ప్రజలపై భారాలు, ప్రభుత్వ ప్రమాదకర విధానాలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దలు కావాలని పిలుపునిచ్చారు. సరిగ్గా పాతికేళ్ల క్రితం విద్యుత్ రంగ సంస్కరణల పేరుతో టిడిపి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రపంచ బ్యాంకు. తాకట్టు పెట్టిన నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందిస్తామని నమ్మబలికి, విద్యుత్ రంగాన్ని మూడు ముక్కలు చేసింది. విద్యుత్ ఉత్పత్తిలోకి ప్రైవేటు కంపెనీలను దించింది. అక్రమ ఒప్పందాలు చేసుకుంది. ఆ విధానాల్లో భాగంగా రూ వెయ్యి కోట్ల విద్యుత్ భారాలను ప్రజలపై మోపింది. ఈ సంస్కరణలను అధ్యయనం చేసిన వామపక్షాలు, ప్రజా సంఘాలు ముంచుకొస్తున్న ముప్పుపై ప్రజలను చైతన్యవంతులు చేశాయి. దశలవారీగా రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని నిర్మించాయి. అంతులేని నిర్బంధకాండను ఎదుర్కొంటూనే ఉద్యమం ఉధృతమైంది. 'చలో హైదరాబాద్' కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. పాలకులు ఇనుప కంచెలు వే సిన, లాఠీలు, తూటాలతో నిర్బంధాన్ని ప్రయోగించారు. ముగ్గురిని పొట్టన పెట్టుకున్నారు. ఎందరినో తీవ్రంగా గాయపరిచారు. అయినా ఉద్యమం ఆగలేదు. అమరుల త్యాగాలతో అది మరింత ముందుకే సాగింది. ఫలితంగా ప్రభుత్వం ప్రతి సంవత్సరం పెంచాలనుకున్న విద్యుత్ చార్జీల విషయంలో వెనకడుగు వేయక తప్పలేదు. చార్జీల పెంపుదలను కొంత కాలం నిలిపివేసింది. విద్యుత్ సంస్కరణల బండారాన్ని బట్టబయలు చేసిన ఆ ఉద్యమం దేశవ్యాప్తంగా ప్రజలను ప్రభావితం చేసింది. దీంతో సంస్కరణల వేగం కూడా తగ్గింది.

పాతిక సంవత్సరాలు గడిచాయి. ఈ కాలంలో వచ్చిన కాంగ్రెస్, వైసిపి ప్రభుత్వాలు కూడా ఏదో ఒక రూపంలో ఇవే విధానాలను కొనసాగించాయి. నేడు టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు విద్యుత్ సంస్కరణలు మూడోదశ అమలు చేస్తున్నామని చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నారు. పవర్ విద్యుత్ జోలికెళ్తే పవర్ అధికారం పోయిందని గుర్తు చేశారు. చౌక విద్యుత్ బూటకమని రుజువయ్యింది. ప్రజలపై విద్యుత్ భారాలు మరింత పెరిగాయి. పేదలు, సామాన్యులు మరింత దోపిడీకి గురవుతున్నారు. చిన్న, మధ్యతరగతి వ్యాపారులు, పరిశ్రమలవారు ఈ భారాలకు గురికాక తప్పటం లేదు. వాస్తవానికి పెరిగిన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ చార్జీలు తగ్గాలి. కార్పొరేట్ల లాభాల కోసం ఈ ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. ఈ పోరాట ఫలితమే, ఉచిత విద్యుత్ వచ్చిందన్నారు.

వ్యవసాయానికి తొమ్మిది గంటల విద్యుత్ అరకొరగానే సాగుతున్నది. ఇక నాణ్యమైన విద్యుత్ అనేది కాగితాల పైనే విమర్శించారు.

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం విద్యుత్ రంగం మొత్తం కార్పొరేట్ల పరం చేస్తుందన్నారు దేశంలోని ప్రజలందరినీ, ప్రతిరోజూ ప్రతి గంటా దోపిడీ చేసే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ రంగంలోఏడు వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఒప్పందం అదానీతో చేసుకున్నారన్నారు. నేడు స్మార్ట్ మీటర్ల పేరుతో అదాని, కార్పొరేట్ల దోపిడీ ప్రతి ఇంటినీ తాకేలా అంతా సిద్ధం చేశారన్నారు. మరోపక్క రైతుల భూములను, సోలార్, క్లీన్, గ్రీన్ ఎనర్జీ పేరుతో లక్షలాది ఎకరాల భూములను వారికే కట్టబెడుతూ, ఏకంగా రాష్ట్ర భవిష్యత్తునే కార్పొరేట్ల చేతిలో పెడుతున్నారు అన్నారు. ఈ సంస్కరణల ప్రమాదం పెరిగిందన్నారు. ఎన్నికల్లోకూటమి ప్రభుత్వం విద్యుత్ బాదుడు తగ్గిస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందన్నారు. 14 నెలల కాలంలోనే సర్దుబాటు చార్జీల రూపంలో ప్రజలపై రూ. 15,485 కోట్ల అదనపు భారం వేసింది. ఇదికాక 2019–24 సంవత్సరాల్లో వినియోగించుకున్న విద్యుత్‌పై మరో రూ. 12,717 కోట్ల ట్రూఅప్ చార్జీలు వేయటానికి రంగం సిద్ధం చేసిందన్నారు. విద్యుత్ సుంకాన్ని యూనిట్‌కి ఆరు పైసల నుండి రూపాయికి పెంచుతూ చట్టబద్ధత కల్పించిందన్నారు. స్మార్ట్ మీటర్లతో స్మార్ట్‌గా దోపిడీకి సిద్ధమైందన్నారు.. ప్రీపెయిడ్ పద్ధతిలో ముందుగానే బిల్లులు వసూలు చేయటం, మీటర్‌కు అయ్యే ఖర్చు ప్రజల నుండే దశలవారీగా వసూలు చేయటం, సమయాన్ని బట్టి అధిక చార్జీలు వసూలు చేయటం ద్వారా కొత్త రకం దోపిడీ మొదలెట్టారన్నారు. ఈ భారాలతో పరిశ్రమలు, వ్యాపారాలు కూడా దెబ్బతింటాయన్నారు. కేంద్రంలో బిజెపి విద్యుత్ సవరణ చట్టం ద్వారా ప్రైవేట్ పరం చేస్తుందన్నారు. ఎందరో ఉపాధి కోల్పోతున్నారు. విద్యుత్ ఉద్యోగుల ఉపాధి, భద్రతకు కూడా ముప్పు వాటిల్లుతున్నది. ఈ సంస్కరణల ప్రమాదకర విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. గత వైసిపి ప్రభుత్వం రూ. 1750 కోట్ల లంచాలు తీసుకుని అదానీ సంస్థతో సోలార్ విద్యుత్ ఒప్పందాలు చేసుకుందని అమెరికా కోర్టులో కేసు నమోదైనా, రాష్ట్రంలో కనీస విచారణ చేయటానికి కూడా టిడిపి



సర్కార్ ముందుకు రావటం లేదు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో గత వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ఒప్పందం చేసుకోగా, దానిని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్రానికి, మోడీకి, అదానీకి లొంగిపోయి, ప్రజలను బలి బలి చేస్తున్నాయన్నారు.

గతంలో ప్రతిపక్షంలోనారా లోకేష్ స్మార్ట్ మీటర్లను పగలకొట్టాలని, శిరిడి సాయి సంస్థల అవినీతి గురించి మాట్లాడిన కూటమి నేతలే, నేడు మీటర్లు బిగించడానికి ఆదేశాలు ఇచ్చారన్నారు. అమరవీరుల స్ఫూర్తితో, విద్యుత్ , ప్రైవేటీకరణ, ట్రూ ఆఫ్ చార్జీలకు,స్మార్ట్ మీటర్ల వ్యతిరేకంగానూ, వామపక్షాలు, లౌకిక పార్టీలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సుంకయ్య, మండల కార్యదర్శి బి నారాయణ, సిపిఐ నాయకులు కోయిలకొండ నాగరాజు, పట్టణ సహాయ కార్యదర్శి పుల్లయ్య,మండల సహాయ కార్యదర్శి హుస్సేన్ పీరా, %ూ×ుఖఎ% నియోజవర్గ కార్యదర్శి అబ్బాసు, చేతి వృత్తిదారుల సమైక్య జిల్లా కార్యదర్శి ఎం రామ్మోహన్, %ూ×ఖీ% మండల కార్యదర్శి ప్రుధ్వి కుమార్, రాఘవేంద్ర, మనోహర్, దస్తగిరి, కొండయ్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## జనసేన ప్రధాన లక్ష్యం ప్రజాసేవ - ఎమ్మెల్యే చిర్రి

పోలవరం ప్రతినిధి, (శుభోదయం న్యూస్): విశాఖపట్నంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో సేనతో సేనాని కార్యక్రమం లో భాగంగా లెజిస్లేటివ్ పార్టీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యల పరిష్కారంపై వ్యూహాలు, రాబోయే రాజకీయ పరిస్థితులపై చర్చ జరిగింది. ప్రజలతో మరింత సన్నిహితంగా ఉండి, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఈ సమావేశంలో సంకల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, జనసేన ప్రధాన లక్ష్యం ప్రజాసేవ అని, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ప్రజల కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

# అపోలో ఫార్మసీ మాయ జాలం...

### బలవుతున్న ప్రజలు : సిపిఐ( ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రంగనాయకులు

నంద్యాల ప్రతినిధి– సుధాకర్(శుభోదయం న్యూస్): సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రంగనాయకులు మాట్లాడుతూ అపోలో మెడికల్ ఫార్మసీలో జరుగుతున్న మందుల మోసానికి పేద ప్రజలు బలైపోతూ ఆర్థికంగా, ఆరోగ్యంగా చితికి పోతున్నారని అన్నారు. మామూలుగా బయట ఉన్న మెడికల్ షాప్ల ఒక స్లిప్పు తీసుకుపోతే డాక్టర్ దగ్గరనుంచి ఈ మెడిసిన్ తీసుకొని రమ్మని చెప్తాడు కానీ అక్కడ దొరకని మందులు

అపోలో ఫార్మసీలో దొరుకుతాయని ప్రజలు వారి ఆరోగ్య బాగుపడాలని డాక్టర్లు రాసిన కంపెనీ మందులు తీసుకుందామని అపోలో మెడికల్ షాపుకి పోతే షాపులో ఉన్న సిబ్బంది వాటికి భిన్నంగా వేరే మందులు వేరే కంపెనీ సేమ్ మందులు ఉన్నాయి అవి ఇస్తాము అని ప్రజలని తప్పుదోవ పట్టిస్తున్నారు. అలా మెడిసిన్ తీసుకున్న ప్రజలు వారికి వచ్చిన ఆరోగ్య సమస్య , ఆరోగ్యం బాగుపడక ఇంకా అనారోగ్య పాలవుతున్నారు.

రోగులు అడిగిన మెడిసిన్ ఇవ్వకుండా గా అందులో ఉన్న సిబ్బంది ఆ మెడిసిన్ షాపులో ఉంచుకొని కూడా అవి ఇవ్వడం కుదరదు ఆ మందులు కటింగ్ చేయనిక రాదు అని చెప్పి ప్రజలని ఏదో విధంగా ఒప్పించి మందులు మార్చుకునే విధంగా వాళ్లని మభ్యపెడుతున్నారు. డాక్టరు ఒక్క పూట మూడు



పూటలా మందులు రాస్తే

అవి కటింగ్ చేయక పోగా అపోలో సిబ్బంది వారిని ఇబ్బంది పెడుతూ కటింగ్ చేయటం కుదరదు అని బాగా గట్టిగా చెప్పేస్తున్నారు. అలా చెప్పే అధికారం అపోలో సిబ్బందికి అపోలో యజమాన్యానికి లేదు ఇండియన్ డ్రగ్ కంట్రోల్ యాక్ట్ లో అలాంటి నిబంధనలు లేవు. కానీ అపోలో సిబ్బంది మాత్రం జిల్లా వ్యాప్తంగా ప్రధానంగా రోగులకు ఉపయోగించే మందులను మాత్రం కటింగు చేసి ఇవ్వడం లేదు వారి నీ ఇబ్బంది పెట్టి ఆర్థికంగా దోచేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా అపోలో ఫార్మసీలు ఉన్న సిబ్బందికి ఫార్మసీలో పని చేసే వారికి కొన్ని అర్హతలు ఉన్నాయి ఆ అర్హతలు లేనివారు కూడా ఫార్మసీలలో పనిచేస్తూ డ్రగ్ కంట్రోల్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీనిపైన ఉన్నత మెడికల్ అధికారులు సరైన పద్ధతిలో విచారణ చేసి ప్రజల ఆరోగ్య రీత్యా అవసరాలకు సరిపడా మోతాదులో మందులు డాక్టర్లు రాసిచ్చిన మందులు ప్రజలకి అపోలో ఫార్మసీ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి ప్రజలు ఏవైతే మందులు కొనలేక ఇబ్బంది పడుతూ ఉన్నారా వాటి ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు ఎన్ని మందులు అడుగుతే అన్ని కటింగ్ చేసి ఇచ్చే విధంగా జిల్లా ఉన్నత మెడికల్ అధికారులు చేయాలి చేసి అపోలో ఫార్మసీ పై చర్యలు తీసుకోవాలి లేకపోతే జిల్లా వ్యాప్తంగా అపోలో మెడికల్ ఫార్మసీ పైన ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో

అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు రాజు,దాసు, కృష్ణ పాల్గొన్నారు

## బుద్ధం గ్రామంలో యానాదులు కాలనీలో గణేష్ మహరాజ్ కి భారీగా పూజలు



బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్): బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం బుద్ధం గ్రామంలో యానాదుల కాలనీలో వినాయక చవితి సందర్భంగా గణేష్ మహరాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యానాదుల కాలనీ లో పోలేరమ్మ తల్లి గుడి దగ్గర గణేష్ మహరాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించడం చాలా సంతోషదాయకమన్నారు, అదేవిధంగా పోలేరమ్మ తల్లి గుడి అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో యానాదుల కాలనీవాసులు అనేకమంది భక్తులు భారీగా పాల్గొని పూజలు నిర్వహించారు,



## వినాయక చవితి పర్వదినాన ఆర్థిక సహాయం

దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లాపెద్ద దోర్నాల లోని స్థానిక సుందరయ్య కాలనీలో సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు మరియు వైఎస్ఆర్సిపి ఎర్రగొండపాలెం నియోజకవర్గ టి ఎన్ టి యు సి అధ్యక్షులు షేక్ షేక్షావలి వినాయక చవితి ఉత్సవాల నిమిత్తం కుల మత విభేదం లేకుండా ఐదువేల రూపాయలను సుందరయ్య కాలనీ యువకులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ నేపథ్యంలో సుందరయ్య కాలనీ వాసులు సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ షేక్షావలికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరయ్య, గాలీం,కాశయ్య, బుజ్జి తదితరులు పాల్గొన్నారు

## చిల్ రోడ్ సెంటర్ సెంటర్ బీసీ సంఘం ఆఫీసులో గణేష్ మహరాజ్ కి ప్రత్యేక పూజలు

బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) : చిల్ రోడ్ సెంటర్ బీసీ సంఘం ఆఫీస్ నందు లీల ప్రసాద్ ఆధ్వర్యంలో గణేష్ మహారాజు పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మట్టి విగ్రహాలతో హడావుడి లేకుండా ఎంత అద్భుతంగా బీసీ సంఘం ఆఫీసులో బీసీ నేతలు పూజా కార్యక్రమాలు చేయడం సంతోషదాయకమన్నారు, అదేవిధంగా కులమతాలకు అతీతంగా అందర్నీ ఆహ్వానించి పూజ కార్యక్రమంలో పాల్గొనడం మరింత సంతోషదాయకం అన్నారు, ఐదు రోజులు జరిగే ఈ పూజా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఈ సందర్భంగా కోరారు,ఈ కార్యక్రమంలో బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం నాయకులు కులమతాలకు అతీతంగా అందరు పాల్గొన్నారు,



## ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

బాపట్ల, (శుభోదయం న్యూస్): బాపట్ల పట్టణంలోని తూర్పు సత్రం దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన అనిత ట్రేడ్ ఫేర్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతీ ఇంటికి ఇంకుడు గుంటలు తీసుకోవడం మంచిది

## -తలుపుల మేజర్ పంచాయతీ ఇన్చార్జి సెక్రెటరీ రవణప్ప నాయుడు

ఉమ్మడి, అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్ ): సత్యసాయి జిల్లా కదిరి నియోజవర్గం తలుపుల మండలంలోని ప్రకాష్ నగర్ కాలనీలో రోడ్లపై వేస్ట్ నీళ్లు పోయడం, స్నానం చేసే నీళ్లు బాత్రూం నీళ్లు రోడ్లుపై పోయడం , అలాగే బట్టలు రోడ్ల పైన ఉతకడం , బోకులు కడిగిన నీళ్లు, ఇల్లు కడిగిన నీళ్లు, రోడ్డు మీద పోయడం జరుగుతుంది. అక్కడ ఉన్న కొంతమంది ప్రజలు మా ఇంట్లో చిన్న పిల్లలు ఉన్నారు. పెద్దలు కూడా జ్వరాలు రావడం దగ్గపడుచు కొన్ని రోగాలు రావడం జరుగుతుంది అని చెప్పి, తలుపుల మేజర్ పంచాయతీ అయినా గ్రామపంచాయతీ సెక్రటరీకి అర్జీ రాశి ఇవ్వడం జరిగింది. ఆయన వెంటనే స్పందించి అక్కడికి వచ్చి నీళ్ళు పోస్తున్న ప్రజలకు చుట్టుపక్కల ఉన్న ఆయన వివరించడం జరిగింది. అలాగే ఆ చుట్టుపక్క ఉన్న ప్రజలకు మీకు జాబ్ కార్డు ఉంటే మీరందరూ ఇంకుడు గుంతలు తీసుకునే అవకాశం ఉంది. మీరు ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు తీసుకోవడం వలన మీకు మీ కుటుంబ సభ్యులకు మంచిది అలాగే టైపాడు,మలేరియా జ్వరాల నుంచి మీరు మీ కుటుంబ సభ్యులు తుప్పకులు ఉన్న ప్రజలు పిల్లలు లను, ప్రజలను



రక్షించిన వారు అవుతారని ఆయన వారికి తెలియజేయడం జరిగింది. ఆగి ఆయన కొన్ని సూచనలు ఇవ్వడం జరిగింది. సార్ మీరు చెప్పినట్టు మేము చేస్తాము అని చెప్పి ఆ చుట్టుపక్కల ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలియడం జరిగింది..

# దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం

## -డా.యం.ఉమేష్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): ఐదేళ్ళ పాలనలో జగన్ రెడ్డి దివ్యాంగుల పెన్షన్ ఒక్క రూపాయి కూడా పెంచకుండా మోసం చేయగా, ఆరు వేల రూపాయలకు పెన్షన్ పెంచి దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం నిలిచింది అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు.ఏ ఒక్క దివ్యాంగుడి పెన్షన్ తొలగించడం లేదని, అర్హులైన ప్రతీ దివ్యాంగుడికి కొత్తగా పెన్షన్ మంజూరు చేసే బాధ్యత చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వానిది అని తెలిపారు.గత వైసిపి ప్రభుత్వంలో బోగస్ సర్టిఫికేట్లతో దివ్యాంగుల కోటాలో పెన్షన్ పొందిన అనర్హులను ఏరివేయడానికి చేపట్టిన తనిఖీ ప్రక్రియను తన ఫేక్ ప్రచారంతో అర్హులైన దివ్యాంగులలో గందరగోళం సృష్టిస్తున్న జగన్ రెడ్డి సైకో బృందం యొక్క అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు.దివ్యాంగుల పెన్షన్ 12 రెట్లు పెంచిన ఘన చరిత్ర చంద్రబాబు నాయుడు గారిది అని, 2014-19 మధ్యకాలంలో అప్పుడు 500 రూపాయలుగా ఉన్న పెన్షన్ 3000 వేలకు పెంచారని గుర్తు చేశారు.2024 లో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం 3000 రూపాయల పెన్షన్ రెట్టింపు చేసి 6000 రూపాయలు అందించి దివ్యాంగులకు అండగా నిలిచింది అని కొనియాడారు.అలాగే, వంద శాతం వైకల్యంతో మంచానికి పరిమితమైన దివ్యాంగులకు పదిహేను వేల రూపాయలు పెన్షన్ అందిస్తున్న ఘనత భారతదేశంలోనే ఒక్క చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వానికే దక్కింది అని కొనియాడారు.2019-24 మధ్యకాలంలో జగన్ రెడ్డి ఒక్క రూపాయి కూడా పెంచలేదని, తన మోసపూరిత మాటలతో కాలం గడిపేసి ఐదేళ్లకు కలిపి పెంచింది 'గుండు సున్నా' అని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ



బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం సింగిల్ విండో ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, సయ్యద్ చాంద్ బాషా, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు మణి తదితరులు పాల్గొన్నారు.

## పల్నాటి సతీష్ కి బిజెపికి ఎటువంటి సంబంధం లేదు

**మంగపేట మండల బిజెపి అధ్యక్షులు రావుల జానకిరావు**



మంగపేట,మండల రిపోర్టర్– తులసి( శుభోదయం న్యూస్ ): ములుగు జిల్లా మంగపేట మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా రావుల జానకిరామ్ ఎన్నికై మండల కమిటీ వేసుకొని రాష్ట్ర పార్టీ మరియు జిల్లా పార్టీ ఆదేశాను సారంగా అధికార పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ అవినీతి అక్రమాలపై ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మరియు ఆరు గ్యారెంటీలు పై ప్రతినిత్యం ఎండగడుతూ బిజెపి పార్టీని ములుగు జిల్లాలోనే ఎంతగానో ముందుకు తీసుకు వెళ్తున్న క్రమంలో మంగపేట మండలంలోని తిమ్మంపేట గ్రామం బీసీ కాలనీకి చెందిన పల్నాటి సతీష్ అనే వ్యక్తి నేను మంగపేట బిజెపి మండల అధ్యక్షున్ని అని చెప్పుకుంటూ పార్టీకి చెడ్డ పేరు తెస్తూ గతంలో జిల్లా పార్టీ బిజెపి మంగపేట మండల అధ్యక్షునిగా ప్రకటించి ఇచ్చిన క్రమంలో పార్టీని తన స్వలాభం కోసం వ్యతిరేక కార్యక్రమాలు చట్ట విరుద్ధమైన పనులు చేసి జిల్లా ఎస్పీ లెవల్లో సతీష్ పై క్రిమినల్ కేసు పెట్టడం జరిగింది . ఇంత జరిగిన సిగ్గు శరం లేకుండా నేనే బిజెపి మండల అధ్యక్షున్ని అని తప్పుడు ప్రచారం చేస్తూ పార్టీని బస్టు పట్టిస్తున్నాడు కాబట్టి మండల ప్రజలారా ఈ వ్యక్తిని నయవంచక మాటలను నమ్మవద్దు అని చెప్తున్నాను బిజెపికి తనకి ఎటువంటి సంబంధం లేదు ప్రెస్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులారా ఈ పల్నాడు సతీష్ అనే వ్యక్తి ముమ్మాటికి బిజెపి పార్టీ కాదు పత్రిక ముఖముగా మీకు నేను తెలియజేస్తున్నాను బిజెపి మండల అధ్యక్షులు రావుల జానకిరావు

## చాట్రాయిలో పేకాట శిబిరం పై దాడిచేసి నలుగురు వ్యక్తులు అరస్టు




చాట్రాయి మండలం, (శుభోదయం న్యూస్) రిపోర్టర్ – చంద్రశేఖర్: ఏలూరు జిల్లా మండల కేంద్రమైన చాట్రాయి ఎస్సై రామకృష్ణకి వచ్చిన సమాచారం మేరకు చాట్రాయి గ్రామము శివారులో పేకాట శిబిరం పై దాడులు నిర్వహించి నలుగురు వ్యక్తులను అదుపు లోనికి తీసుకుని వారి వద్ద నుండి %=౾% 1,04,600/- నగదును స్వాధీనం చేసుకున్నట్లు సదరు వ్యక్తులపై చాట్రాయి పోలీస్ స్టేషన్లో కేసును నమోదు చేసినట్లుగా ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా చాట్రా యి ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులను కలగజేసే జూద క్రీడలను ఎవరైనా ప్రోత్సహిస్తే లేదా పాల్గొ న్న అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జూదం ఏ రూపంలో ఉన్న ఉపేక్షించమని ప్రజలు వారి యొక్క ఆర్థిక ఇబ్బందులకు ఇబ్బందులు కలిగించే జూద క్రీడల యొక్క సమాచారాన్ని పోలీసు వారికి తెలియ చేయాలి అని,సమాచారం అందించినటు వంటి వారి యొక్క వివరాల ను గోప్యంగా ఉంచు తామని చాట్రాయి ఎస్ఐ రామకృష్ణ హెచ్చరించారు.

## న్యూ బోయినపల్లి మూవీ స్పాట్ వద్ద ఏర్పాటు చేసిన మండలములో గణనాథునికి ప్రత్యేక పూజలు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్),ఆగస్టు 28: కంటోన్మెంట్ న్యూ బోయినపల్లి బ్రదర్స్ యువసేన మూవీ స్పాట్ వద్ద (9వ) ఏర్పాటు చేసిన వినాయక మండపం లో సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్ గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమములో మనికాంత్,యశ్వంత్,వంశి,నిఖిల్,విశాల్,మహేష్,క్రాంతికర,రాజేష్,హర్ష,యశ్వంత్ యాదవ్,అవినాష్, ఫణి,శివ,ప్రతీక్,నాగరాజు,శ్రీనివాస్ రెడ్డి ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## జడ్పీటీసీ ఎంపీటీసీ ఎస్సిలకు ఇవ్వాలి



మంగపేట,మండల రిపోర్టర్– తులసి( శుభోదయం న్యూస్ ):మంగపేట మండ లంలో 2005 లో స్థానిక ఎన్నికలు జరిగా యి అప్పటి నుండి ఇప్పటి వరకు మం డలంలో స్థానిక ఎన్ని కలు జరగక ఇరవై సంవత్సరాలు గడు స్తున్నవని ఇప్పటి కై నా స్థానిక ఎన్నికలు జరిగేల ప్రభుత్వం చోరువ తీసుకోవా లని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ అన్నారు.మంగపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయ కుల అత్యవసర సమావేశం నిర్వహిం చారు.జడ్పీటీసీ ఎంపీ టీసీలు రిజర్వేషన్ ప్రకారం ఎస్సిలకు ఇవ్వాలని జిల్లా కలె క్టర్ ని రాష్ట్ర ప్రభు త్వంను కోరుతు న్న మని స్థానిక ఎన్ని కలు లేక మండలం అభివృద్ధిలో వెనుక పడిపోతుందని స్థాని క ఎన్నికలు లేక అధి కారులు పార్టీల నా యకులు ఇష్ట రాజ్యం గా జరుగుతున్నవి జడ్పీటీసీ ఎన్నికలో ఎస్టీ బీసీ జనరల్ పదవి కాలాలు ము గిశాయి గనుక ఇ పుడు ఎస్సిలకు కచ్చితంగా ఇవ్వా లని అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు లంజపెల్లి సారయ్య, కోలుకుల కిరణ్, ఇసంపెల్లి ఉదయ్, దాసరి విష్ణు,దాసరి మహేష్,దిలీప్,కాట ఆదిలక్ష్మి,పాల్గొన్నారు.

# గంటవాని పల్లె వాగును పరిశీలిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేష్



దోర్నాల మండలా రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా దోర్నాల మండలం గంటవాని పల్లె సమీపంలో గంటవాని వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో కర్నూల్ విజయవాడ ప్రధాన రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి, సమాచారం అందుకున్న దోర్నాల ఎస్సై మహేష్ హుటాహుటిన అక్కడికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. వాగును దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వాహనదారులకు ఎస్ఐ మహేష్ విజ్ఞప్తి చేశారు. అలానే సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రజలు ఎవరు వాగును దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ మహేష్ సిబ్బందికి సూచించారు

## బీడీ కాలనీ వాసులకు రెక్క పురుగుల బెడద




తొట్టంబేడు,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): మండలంలోని తొట్టంబేడు పంచాయితీ బీడీ కాలనీలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోడౌన్ నుంచి రెక్క పురుగులు విపరీతంగా వచ్చి దాడి చేస్తున్నాయని బీడీ కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.రాత్రిపూట మరి ఎక్కువ అవుతున్నాయని బీడీ కాలనీ వాసులు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు.గౌడన్ నిర్వాహకులు చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో పురుగుల నియంత్రణ స్ప్రే చేసి చాలాకాలం అవుతుందని అందువలన రెక్క పురుగులు విపరీతంగా పెరిగి పరిసర ప్రాంత ప్రజలను త్రీవ ఇబ్బంది పెడుతున్నాయని ఆ వీధిన రావాలంటే భయపడుతున్నారన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ రెక్క పురుగులు లేకుండా నివారణ చర్యలు చేపట్టాలని బీడీ కాలనీ వాసులు కోరుతున్నారు

## మృతుని కుటుంబానికి భరోసాగా నిలిచిన శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్..



మంగపేట,మండల రిపోర్టర్– తులసి( శుభోదయం న్యూస్ ): మంగపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన కర్రీ పుల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగ వారి కుటుంబానికి శ్రీ లక్ష్మీనరసింహ దత్తసేన సేవా ట్రస్టు చైర్మన్ ఏడు నూతనల ఈశ్వర్ చందు ఆదేశాల మేరకు ట్రస్ట్ సభ్యులు 50 కేజీల బియ్యం ఐదు కేజీల నూనె క్యాను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ముఖ్య సలహాదారుడు జై భీమ్ రామ్మోహన్ మరియు ట్రస్ట్ సభ్యుడు మద్దుల రాకేష్ పాల్గొన్నారు

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### -సబ్ ఇన్స్పెక్టర్ వాసం క్రాంతి కుమార్



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్): నిబంధనల ప్రకారం గణేష్ ఉత్సవాలను నిర్వహించాలని జీలుగుమిల్లి సబ్ ఇన్స్పెక్టర్ వాసం క్రాంతికుమార్ మరొకసారి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు ఆదేశించారు. గణేష్ ఉత్సవాలను ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఆయన అన్నారు. మండపాల వద్ద డిజె సౌండ్ సిస్టంతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని మండపాల వద్ద అశ్లీల నృత్యాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండపాల వద్ద ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకునే పూర్తి బాధ్యత కమిటీ వారిదే అన్నారు. కమిటీ వారికి గణేష్ ఉత్సవాలలో పాటించవలసిన నియమ నిబంధనలు మరోసారి తెలియజేయడం జరిగిందన్నారు. 11 రోజుల్లోపే గణేష్ నిమజ్జనాలు చేయాలని, అప్పటివరకు మాత్రమే అనుమతించబడుతుందని అన్నారు. చట్టాన్ని ఎవరు ఉల్లంఘించిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

తొట్టంబేడు,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : మండలంలో సీఎం సహాయనిధి కింద లబ్ధిదారులకు సుమారు 2,11,613 రూపాయల చెక్కులను బొజ్జల బృందమ్మ అందజేశారు,తొట్టంబేడు మండలం లింగమనాయుడుపల్లి కి చెందిన చెంగమనాయుడు 78,213 రూపాయలు,చిన్న సింగమలకు చెందిన పార్వతమ్మకు 22,400 రూపాయలు, కొనతనేరికి చెందిన చంద్రశేఖర్ నాయుడుకు 81,000, కిరణ్ 30,000 సీఎం సహాయనిధి చెక్కులను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి బొజ్జల బృందమ్మ పంపిణీ చేశారు,బాధితుల ఇంటి వద్దకు వెళ్లి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి బాధిత కుటుంబాలకు వరమన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావిళ్ళ ముని రాజా నాయుడు, తొట్టంబేడు మండలం సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడు,యూనిటీ ఇన్చార్జులు లెక్కలు మురళి నాయుడు, జి శంకర్ నాయుడు, అడ్వకేట్ కమల్ , క్లస్టర్ ఇంచార్జ్ కొన్నలి రమేష్, ,కొనతనేరి పంచాయతీ సర్పంచ్ గాలి బాలాజీ నాయుడు, చిన్న సింగమల పంచాయతీ సర్పంచ్ మేకల మాధవి, మల్లీశ్వరి, గంధం శీను ,భూతి ఇన్చార్జి గుర్రప్ప, కమల్నాథ్ ,సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## చికిత్స పొందుతూ టీడీపీ కార్యకర్త మృతి



తొట్టంబేడు, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): చికిత్స పొందుతూ టీడీపీ కార్యకర్త మృతి చెందిన సంఘటన గురువారం మండలంలోని బోనుపల్లి దళితవాడలో చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు..స్థానిక గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త కొప్పల రమేష్(44) కొయ్యబొమ్మల కళాకారుడిగా జీవనం సాగిస్తున్నాడు. పది రోజుల కిందట ప్రమాదవశాత్తు కింద పడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. తిరుపతిలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. ఈ క్రమంలో గురువారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్యా, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోవడంతో రమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నెమళ్ళూరు బుజ్జి ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): పట్టణంలోని ఎన్టీఆర్ దేవరమిట్ట నందు శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు సచివాలయ సెక్రెటరీలు,రేషన్ షాపు డీలర్లు పంపిణీ చేసారు.ఈ పంపిణీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి ముఖ్య అతిథిగా పాల్గొని కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా నెమళ్ళూరు బుజ్జి మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు కోర్డుతో అధునాతనంగా నూతన సాంకేతికతతో రూపొందించ బడ్డాయని తెలిపారు. ఎటువంటి రాజకీయ నాయకుల ఫోటోలు లేకుండా ప్రభుత్వ గుర్తులో కొత్త రేషన్ కార్డులు ముద్రించి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆదర్శంగా నిలబడ్డారు.ఈ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో సెక్రెటరీలు మునిక్రిష్టా రెడ్డి,సునీల్ రేషన్ డీలర్లు శీన, రఘ తెలుగుదేశం కార్యకర్తలు శివ,లోకేష్,కేశవ,రవి తదితరులు పాల్గొన్నారు.సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు సచివాలయ సెక్రెటరీలు,రేషన్ షాపు డీలర్లు పంపిణీ చేసారు.ఈ పంపిణీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి ముఖ్య అతిథిగా పాల్గొని కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా నెమళ్ళూరు బుజ్జి మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు కోర్డుతో అధునాతనంగా నూతన సాంకేతికతతో రూపొందించ బడ్డాయని తెలిపారు.ఎటువంటి రాజకీయ నాయకుల ఫోటోలు



లేకుండా ప్రభుత్వ గుర్తులో కొత్త రేషన్ కార్డులు ముద్రించి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదర్శంగా నిలబడ్డారు.ఈ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో సెక్రెటరీలు మునిక్రిష్టా రెడ్డి, సునీల్ రేషన్ డీలర్లు శీన, రఘు తెలుగుదేశం కార్యకర్తలు శివ, లోకేష్, కేశవ, రవి తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపురంలో ఘనంగా పొట్టల పండుగా



మంగపేట,మండల రిపోర్టర్– తులసి( శుభోదయం న్యూస్ ):మంగపేట మండలం తిమ్మాపురం గ్రామం లో సమ్మక్క ముసలమ్మ తల్లి మాఘా మాసంలో వచ్చే పొట్ట పండుగను ఆది వాసి సంస్కృతి సాంప్ర దాయం ప్ర కారం ఆదివాసీలుఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమం దేవర బాల కొమరం రామయ్య,పెద్దమ నిషి కొమరం సమ్మ య్య,కుల పెద్దమనిషి రేష నర్సింగరావు, మాజీ సర్పంచ్ నర్సింగరావు,మాజీ ఎంపీటీసీ సారయ్య, ములుగు మార్కెట్ డైరెక్టర్ కొమరం బాలయ్య,పోలేబో యిన బిక్షపతి, నరసయ్య,నర్సింగ రావు,పాపారా వు,పాల్గొన్నారు.

# అన్నదాతలను గోస పెడుతున్న ప్రభుత్వం

## -బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు



మంగపేట,మండల రిపోర్టర్– తులసి( శుభోదయం న్యూస్ ):ములుగు జిల్లా వ్యాప్తంగా రైతులకు స కాలంలో యూరియా అందక వర్షాన్ని సైతం లెక్కచేయకుండా క్యూలైన్లో నిలబడే పరిస్థితి తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్న దాతలు రోడ్డెక్కి ఒక్క బస్తా కోసం అరిగో సలు పడాల్సిన పరి స్థితి తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యగా యూరియా నిలువలను ఉంచ కుండా ప్రభుత్వం సాచివేత ధోరణితో రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తగలక మా నదని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అ ధ్యక్షుడు లక్ష్మణ్ బాబు ఆవేదన చెం దారు.ఆనాటి రోజులను కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిందని అప్పటి కాంగ్రెస్ తెలుగుదేశం ప్రభు త్వాలు కూడా రైతు లకు ఎరువులు అందక చెప్పులు లైన్ లో పెట్టి నిల్చునే పరిస్థితి తీసుకు వచ్చిందని అదే పరిస్థితిని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఆవలంబిస్తుందని ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు గుర్తు చేశారు.ఒకవైపు మంత్రులు నిస్సిగ్గుగా రాష్ట్రం లో యూరియా కొరతే లేదని ఎక్కడ కూడా రైతులు క్యూలైన్లో నిలబ డట్లేదని సిగ్గు లేకుం డా చెప్తున్నారు ప్రతి రోజు రాష్ట్రంలో ములుగు జిల్లాలో రైతులు అనేక చోట్ల ఎరువుల షాపుల ముందు సహకార సంఘాల ముందు బారులు తిరి ఎన్నో తిప్పల పడుతూ లైన్లలో నిలబడుతుం టే మంత్రులకు ఈ ప్ర భుత్వానికి కనపడట్లే దా అని ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు అన్నారు.కేసీఆర్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా దేశంలోనే పేరు తెచ్చుకుందని రాష్ట్రం లో యూరియా ని లువలను ఉంచి రైతులను రారాజు లుగా చేసిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వం అని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట య మకింకరులాగా తయారయ్యారని లక్ష్మణ్ బాబు అ న్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అన్నం పెట్టే రైతులకు యూరియా సకా లంలో అందించాల ని కాకుల మర్రి లక్ష్మ ణ్ బాబు డిమాండ్ చేశారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

## -నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన యువనేత కుంజా సూర్య

మంగపేట,మండల రిపోర్టర్– తులసి( శుభోదయం న్యూస్ ): గురువారం రోజున రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %ఁ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు,ఈరోజు మంగపేట మండలం లోని రాజుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రీ బాలయ్య చిన్న కుమారుడు కర్రీ పుల్లయ్య ఇటీవల అనారోగ్యం తో స్వర్గస్థులు అవ్వగా వారి నివాసం వద్దకు వెళ్లి అయన చిత్ర పటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుంది అని భరోసానిచ్చి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %ఁ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క కుమారుడు యువ నాయకులు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్యన్న చొరవ తో అయన కుటుంబ సభ్యులకు 10,000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం... గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రూ సమ్మయ్య,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, బ్లాక్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు,సింగల్ విండో డైరెక్టర్ గంటా సునీత రామారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న,సీనియర్ నాయకులు..




తుమ్మల ముఖర్జీ, పైయ్యావుల నర్సింహారావు,గంగెర్ల రాజారత్నం,బోనుగు హనుమంతరావ్, గంగెర్ల నాగరాజు, కొమరం సారయ్య,వీర్ల జయకృష్ణ,కర్రీ ఏడుకొండలు, కర్రీ శ్రీను, కర్రీ చిన్నోడు,సోలిపురం సత్యనారాయణ రెడ్డి,మరియు తదితరులు పాల్గొన్నారు..

# నాగిరెడ్డిపల్లి,నందనం జాతీయ రహదారిపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలి

## -సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):చిట్యాల నుండి భువనగిరి మీదుగా జగదేపూర్ వరకుప్రయాణికులు, వెహికల్స్ మీద వెళ్లే ప్రధాన జాతీయ రహదారి భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి,నందనం గ్రామాల మధ్యన ఉన్న జాతీయ రహదారిపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీకోరారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నందనం నాగిరెడ్డిపల్లి మధ్యన రోడ్డుపై నుంచి నీళ్లు పోతున్న ప్రాంతాన్ని సందర్శించిన అనంతరం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ గత 10 నుంచి 12 సంవత్సరాలుగా నాగిరెడ్డిపల్లి నందనం మధ్యన రోడ్డ నుండి నీళ్లు పోవడానికి ఉన్న బ్రిడ్జిసరిపోకపోవడంతో అనేకసార్లు చిన్న వర్షానికి కూడా వాహనాలు ప్రయాణికులు రోడ్డు దాటడంలో ఇబ్బందులు పడుతున్నారని, ప్రాణాలుపోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.భువనగిరి పట్టణంమొదలుకొని మండల పరిధిలోని10 గ్రామాలకు పైగా చెరువులు నుండి అలుగులు పోయడం జరుగుతుంది.గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బ్రిడ్జిని వెడల్పు,ఎత్తు లేకపోవడంతో వచ్చిన వరదతో ప్రయాణికుల ప్రాణాలుపోగొట్టుకుంటున్న పాలకులకు పట్టదా,ఇంకా ఎన్ని ప్రాణాలు పోతే పాలకులుస్పందిస్తారని ప్రభుత్వాన్నిప్రశ్నించారు. ఇప్పటికైనా నాగిరెడ్డిపల్లి నందనం గ్రామాల మధ్యన జాతీయ రహదారి పైన నీళ్లు పోవడానికి తక్షణం హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని సూచించారు. భువనగిరి పట్టణం మొదలుకొని మండల పరిధిలోని 10 గ్రామాలకు పైగా చెరువులు నుండి అలుగులు పోయడంతో ఆ నీళ్లు మొత్తం కూడా ఈ జాతీయ రహదారి పైన చిన్న బ్రిడ్జి నుండి నీళ్లు అవతలి భాగం పోవడానికి లోతు వెడల్పు సరిపోక రోడ్డు పైనుండి నీళ్లు వెళు తున్నాయని,నీళ్ల లోతు ప్రయాణికులకు సరైన అవగాహన లేక నీళ్లు దాడుతూ ప్రాణాలుపోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.పాలకులు వర్షాలకు నీళ్లు వచ్చినప్పుడు ప్రజలు, రాజకీయ పార్టీలు ఆందోళన చేసినప్పుడు కంటి తడుపు చర్యలు తప్ప పరిష్కారం చూపడం లేదని విమర్శించారు.గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి పలుమార్లు సిపిఎం ఆధ్వర్యంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరిన పట్టించుకోవడంలేదని అన్నారు.వివిధ జిల్లాలను రాష్ట్రాలను కలుపుతూ కొనసాగుతున్న ఈ జాతీయ రహదారి చాలా కీలకమైనదని, వందలాది ట్రాన్స్పోర్ట్ వెహికల్స్, వేలాదిమంది ప్రయాణికులు ఈ రోడ్డు వెంబడి నిత్యము రాకపోకలు కొనసాగిస్తారని ఇలాంటి రోడ్డు విషయంలో పాలకులు నిర్లక్ష్యంగా ఉన్నారని అన్నారు.గత రెండు రోజులుగా ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు.ఇప్పటికైనా స్థానికశాసనసభ్యులతో పాటు జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగం స్పందించి హై లెవెల్ బ్రిడ్జిని తక్షణం నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని జహంగీర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,భువనగిరి మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం,మండల నాయకులు వడ్డబోయిన వెంకటేష్, గునుగుంట్ల శ్రీనివాస్, అబ్దుల్లాపురం వెంకటేష్,కొండపురం యాదగిరి,జిట్టా అంజిరెడ్డి,ఎదునూరి వెంకటేష్,సురుపంగా ప్రకాష్, ఆయా గ్రామాలకు సంబంధించిన సిపిఎం సభ్యులు కడారి కృష్ణ, ఎండి జహంగీర్, కొల్లూరి సిద్దిరాజు, మొగిలిపాక సుధాకర్, గంగదారి గణేష్,బీస్ సతీష్ లు తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించనిలబ్ధిదారులకు నోటీసులు

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్లను ఎంపీడీవో జలేందర్ రెడ్డి పరిశీలించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తగు సూచనలు ఇచ్చారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించని వారికి తొందరగా ముగ్గుపోసి పనులుప్రారంభించవలసినదిగా లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పనులు మొదలు పెట్టని వారికి నోటీసులు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించినారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సందీప్ రెడ్డి, హౌసింగ్ ఏఈ కిరణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు, గ్రామ పంచాయతీ బిల్లు కలెక్టర్ బాబు గ్రామపంచాయతీ సిబ్బంది ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పోస్ట్ కార్డుల కార్యక్రమం

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):రామన్నపేట పట్టణ కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ వద్ద పోస్టు కార్డుల కార్యక్రమం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు పోస్టు కార్డుల కార్యక్రమంనిర్వహించారు.అనంతరం తెలంగాణఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్,ముఖ్య అతిథి రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న మండల అధ్యక్షులు నోముల శంకర్ మాజీ ఉపసర్పంచ్ గంగాపురం యాదయ్య మాట్లాడుతూ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నటువంటి 250 గజాల ఇంటి స్థలం అదేవిధంగా జార?ండ్ ప్రభుత్వం తరహా ఉద్యమకారులకు25వేల పింఛన్లు ఇవ్వాలని కోరారు.ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు కొండే మల్లేశం గుండ్లపల్లి బాలయ్య ఆముద శ్రీనివాస్ మోటే అంజయ్య పోత్కాని అశోక్ ఆళ్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# విజన్ ఎల్ఎల్ఎమ్స్ అండ్ రియల్ టైమ్ యూజ్ కేసెస్ పై అతిథి ఉపన్యాసం

హైదరాబాద్, (శుభోదయం న్యూస్): సీబీఐటీ హైదరాబాద్ లోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం, వి-మేధా క్లబ్ ఆధ్వర్యంలో “విజన్ ఎల్ఎల్ఎమ్స్ అండ్ రియల్ టైమ్ యూజ్ కేసెస్” పై ప్రత్యేక అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా రైలు పరిశ్రమలో పరిశోధన అంశాలు %-% ఆలోచనలు, ధోరణులు, అవకాశాలు మరియు జెన్ ఎ ఐ వినియోగాలు పై దృష్టి సారించబడింది. ఈ సదస్సులో హిటాచీ రైల్, బెర్లిన్, జర్మనీ డిజిటల్ సెంటర్ హెడ్ శ్రీ విజయభాస్కర్ అదుసుమల్లి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు.

ఈ సందర్భంలో ఐటీ విభాగ ప్రొఫెసర్ మరియు వి-మేధా క్లబ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డా. రామకృష్ణ కొలికిపోగు, క్లబ్ యొక్క విజన్, మిషన్‌లను పరిచయం చేస్తూ, విద్యార్థులలో నేర్చుకునే ఆసక్తి, కలసికట్టుగా పనిచేయడం, మరియు సమాజ ప్రయోజనం కోసం ఎ ఐ ని నైతికంగా వినియోగించే విధానాలను ప్రోత్సహించడం లో వి-మేధా పాత్రను వివరించారు. అనంతరం 2025%-%26 విద్యా సంవత్సరానికి వి-మేధా కొత్త ఎగ్జిక్యూటివ్ కమిటీని ప్రకటించారు:

ప్రెసిడెంట్ %-% శ్రీ మహమ్మద్ అబ్దుల్ రఫే సాజిద్ (ఐటీ)
వైస్ ప్రెసిడెంట్ %-% శ్రీ శశిధర్ (ఐటీ)
జనరల్ సెక్రటరీ %-% శ్రీ సాయి ప్రకాశ్ (ఐటీ)
జాయింట్ సెక్రటరీ %-% శ్రీమతి హజ్రా సాబా (బయోటెక్)
టెక్నికల్ టీమ్ హెడ్ %-% శ్రీ సాయి మనోజ్ (ఎఐఎమ్ఎల్ )
డిజైన్ టీమ్ హెడ్ %-% శ్రీమతి కీర్తి (ఎఐఎమ్ఎల్ )
ఈవెంట్స్ %ఁ% పిఆర్ హెడ్ %-% శ్రీమతి వైష్ణవి (కెమికల్ ఇంజనీరింగ్)

కొత్త కమిటీ ఆధ్వర్యంలో “ఎఐ ఫర్ సోషల్ గుడ్ ” అనే థీమ్‌తో వర్క్‌షాప్‌లు, ప్రాజెక్టులు, అవుట్‌రిచ్ కార్యక్రమాలు చేపట్టి, విద్యార్థుల్లో పరిశోధన మరియు ఆవిష్కరణలపై ప్రేరణ కలిగించేలా పలు చర్యలు తీసుకోనున్నారు.

అతిథి ప్రసంగంలో శ్రీ విజయభాస్కర్ అదుసుమల్లి, రైలు పరిశ్రమలో ప్రిడిక్టివ్ మెయింటెనెన్స్, ప్రయాణికుల భద్రత, ఎనర్జీ ఆప్టిమైజేషన్, ఆపరేషన్ల ఆటోమేషన్ వంటి అభివృద్ధి చెందుతున్న పరిశోధన రంగాలపై లోతైన అవగాహన కల్పించారు. అలాగే, జనరేటివ్ ఎఐ వినియోగాలు %-% రియల్ టైమ్ వీడియో అనలిటిక్స్, ఇంటెలిజెంట్ షెడ్యూలింగ్, కస్టమర్ అనుభవాల వ్యక్తీకరణ, ట్రాన్స్‌పోర్టేషన్ నెట్‌వర్క్‌లలో డిసిషన్ సపోర్ట్ సిస్టమ్స్ వంటి అంశాలపై తన అనుభవాన్ని పంచుకున్నారు. ఈ ప్రసంగం విద్యార్థుల్లో పరిశోధనాత్మక ఆలోచనలను పెంపొందించడంతో పాటు, పరిశ్రమలు మరియు సమాజానికి ఉపయోగపడే ఎఐ ఆధారిత పరిష్కారాల రూపకల్పన పై దృష్టి సారించేందుకు ప్రేరేపించింది.

కార్యక్రమం ప్రారంభంలో ఐటీ విభాగాధిపతి డా. ఎం. వేణుగోపాల చారి సభను ఉద్దేశించి స్వాగతం పలికారు. కొత్త వి-మేధా కమిటీని అభినందించి, ముఖ్య అతిథి ఆహ్వానాన్ని స్వీకరించి, తన అనుభవాన్ని పంచుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు ప్రొ. ఎన్. రామా దేవి, డా. టి. సత్యనారాయణ మూర్తి, డా. ఎన్. సుధాకర్ యాదవ్, శ్రీ వై. చంద్రశేఖర్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు.

చివరిగా, ఐటీ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ శ్రీ కె. గంగాధర్ రావు, వోటాఫ్ థ్యాంక్స్ అందిస్తూ ముఖ్య అతిథి, ప్రిన్సిపల్ ప్రొ. సి. వి. నరసింహులు, వైస్ ప్రిన్సిపల్స్ ప్రొ. కె. కృష్ణ వేని, ప్రొ. పి. వి. రవీందర్ రెడ్డి, ప్రొ. బి. లింగారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు మరియు నిర్వాహక బృందంకు కృతజ్ఞతలు తెలిపారు.




ఈ సదస్సు విద్యార్థులు, అధ్యాపకులలో పరిశోధన ఆధారిత కెరీర్‌లపై అవగాహన పెంపొందించడంతో పాటు, కొత్త సాంకేతికతలతో కూడిన పరిష్కారాల రూపకల్పనకు ప్రేరణనిచ్చింది.

# రామగుండం నియోజకవర్గంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





రామగుండం మండలం, రిపోర్టర్– (శుభోదయం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏరియల్ మార్గం ద్వారా పెద్దపల్లి జిల్లాలోని గోలి వాడ పంప్ హౌస్ వద్ద ఉన్న హెలిపాడ్ వద్దకు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం అంతర్గాం లోని శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు ను సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తం కుమార్ రెడ్డి, టి పి సి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ల తో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టుకు వస్తున్న వరద, ప్రస్తుతం ఉన్న నీటి నిలువ, దిగువకు వదులుతున్న వరద మొదలగు వివరాలను ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణ పకడ్బందిగా ఉండాలని, వరద ముగిసే సమయానికి ప్రాజెక్టు నీటి నిల్వ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని సీఎం సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. వరద పెరిగే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. గోదావరి నీటిని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా జంక్షన్ లాగా ఎల్లంపల్లి ప్రాజెక్టును ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిందని సీఎం తెలిపారు. నిపుణులు, ఇంజనీర్ల సూచనలు, సలహాలు తీసుకొని కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల ప్రాజెక్టు పునరుద్దరణ, మరమ్మత్తు అవకాశాలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట ఇరిగేషన్ సి.ఈ. సుధాకర్ రెడ్డి, ఎస్.ఈ. శ్రీనివాస్ గుప్తా, అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు, ఆర్డీవో గంగయ్య, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండల స్థాయి నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభగల అధ్యక్షులు సోషల్ మీడియా తదితరులు ఉన్నారు.

# విద్యుత్ అమరవీరుల త్యాగాలు వృధా కాలేదు.

## -సంస్మరణ సభలో సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె. కనకరాజ్



గోదావరిఖని టౌన్, రిపోర్టర్– (శుభోదయం న్యూస్): విద్యుత్ అమరవీరుల త్యాగాలు వృథాకాలేదని సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె కనకరాజ్ అన్నారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో జరిగిన విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోసిక మోహన్, కామ్రేడ్ గౌతం గోవర్ధన్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ముందుగా అమరవీరుల స్థూపానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు ఆర్థిక విధానాలను అవలంబించోద్దని, కరెంటు చార్జీలను పెంచొద్దని రెండువేల సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వామపక్ష పార్టీలు చేసిన మహత్తర పోరాటం వల్ల నేడు కరెంటు చార్జీలు ఇంకా సామాన్యులకు అందుబాటులో ఉండటానికి కారణమని దాంట్లో అమరులైనటువంటి రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి ల త్యాగం వృధా కాలేదని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రైతులు వ్యవసాయం చేసుకోవడానికి కరెంటు లేకపోవడం, కరెంటు చార్జీలు పెంచడానికి ఆనాడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రయత్నం చేస్తే నాడు కమ్యూనిస్టు పార్టీలతో పాటు తొమ్మిది వామ పక్ష పార్టీలు ఇచ్చిన పిలుపు నిందుకొని చలో అసెంబ్లీ కార్యక్రమానికి హైదరాబాద్ కు వేలాది మంది ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు వస్తె దానిని తట్టుకోలేని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరసన కారులపై గుర్రాలతో తొక్కించి పోలీసులతో కాల్పులు జరిపించాడని ఆ కాల్పుల్లో రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి లు మరణించడం చాలా బాధాకరమని ఇప్పటికైనా ఈ ప్రభుత్వాలు వారి అమరత్వాన్ని గుర్తించి వాళ్ళ కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్యుత్ రైతులకు అందు బాటులో ఉన్నది అని అంటే అది ఆనాడు కమ్యూనిస్టులు చేసిన పోరాటం వల్లేనని, కమ్యూనిస్టులు ఏం చేశారు అని అడిగే వాళ్లకు ఇదే ఒక సమాధానమని, అమరవీరులు చూపినటువంటి పోరాట స్ఫూర్తిని తీసుకొని రానున్న రోజుల్లో మరిన్ని పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్ళపెల్లి మల్లయ్య, మర్కాపురి సూర్య, మడికొండ ఓదెమ్మ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ తొడుపునూరి రమేశ్ కుమార్, ఆసాల రమ, రేణుకుంట్ల ప్రీతం, నాయకులు అసల నవీన్, కల్వల జగన్, సుందర్ రాజ్, రాజేశ్వర్ రావు నూకల మొండి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా ముసాయిదాను పరిశీలించి

# అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకుపోవాలి

## మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్



రామగుండం మండలం, రిపోర్టర్– (శుభోదయం న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ల జాబితా రూపకల్పనలో అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు ముందు జాగ్రత్త వహించాలని సూచించారని, ఎన్నికల సంఘం ఇచ్చే ఓటర్ జాబితా ముసాయిదాను గ్రామ స్థాయిలోనే పరిశీలించి అభ్యంతరాలను అధికారుల దృష్టికి వెంటనే తీసుకుపోవాలని పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలని మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ పేర్కొన్నారు. ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే దురుద్దేశంతో బీఆర్ఎస్ సానుభూతిపరులు, కార్యకర్తల ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగించే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడవచ్చని అనుమానం ఉందని, ఓటర్ జాబితాలో పేరు లేని వారు తమ అభ్యంతరాలను చెప్పుకోవడానికి తక్కువ గడువు విధించడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తుందని తెలిపారు. ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, ఎల్. రమణతో పాటు బీఆర్ఎస్ లీగల్ సెల్ ఇంఛార్జ్, జనరల్ సెక్రటరీ భరత్ కుమార్ లతో కేటీఆర్ గారు ఓ కమిటీ ఏర్పాటుచేశారని స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా ముసాయిదాలో ఏమన్న అవకతవకలు, అక్రమాలు జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయకులు ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ రోజు నుంచే గ్రామస్థాయిలో ఓటర్ల జాబితా తయారీ ప్రారంభమవుతుందని, ఈనెల 29న జిల్లాస్థాయిలో, 30వ తేదీ నుంచి మండలస్థాయిలో ఎన్నికల సంఘం అధికారులతో రాజకీయ పార్టీల సమావేశాలు జరుగుతాయని వివరించారు. ఈ సమావేశాలకు పార్టీ జిల్లా స్థాయు నాయకులు ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు లేదా పార్టీ ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఈ సమావేశాల అనంతరం అధికారుల నుంచి ముసాయిదా ఓటర్ల జాబితాను వెంటనే సేకరించి, దాన్ని గ్రామశాఖ నాయకులకు పంపాలని సూచించారు. ఓట్లు ఉన్నాయో లేదో క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఓట్లు గల్లంతైనట్లు తేలితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆగస్టు 31వ తేదీలోగా సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో అధికారికంగా అభ్యంతరాలను నమోదు చేయించాలని, ప్రభుత్వం పన్నుతున్న కుట్రలను మీడియా సమావేశాల ద్వారా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని, సెప్టెంబర్ 2న ప్రచురించే తుది జాబితాలో అందరి ఓట్లు ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు

# పలువురు కార్యకర్తలను పరామర్శించిన - పోచారం భాస్కర్ రెడ్డి



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూర్ పట్టణ కేంద్రం లో పలువురు కార్యకర్తలను పరామర్శించిన మాజీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల డిసిసిబి ఛైర్మెన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఇవివల అనారోగ్య భారిన పడి కోలుకున్న దుంపల రాజు ను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని ఆయన సూచించారు. అలాగే జర్నలిస్ట్ గంగరాజు ఇటీవల అనారోగ్యం బారిన పడ్డ గంగరాజులును పరామర్శించిన అనంతరం తాజా మాజీ ఎంపీటీసీ సందీప్ పటేల్ సోదరుడు ప్రదీప్ పటేల్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించిన ఆయన కుటుంబాన్ని పరమర్శించాడు. ఈ కార్యక్రమం లో ఏఎంసి వైస్ ఛైర్మన్ యామ రాములు,మాజీ ఎంపీపీ రఘు,నాయకులు అవారీ గంగారం,శశికాంత్, ప్రవీణ్,మన్నాన్,లాయక్, కొరిమే రఘు, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూర్ మంజీర ను పరిశీలించిన పోచారం భాస్కర్ రెడ్డి



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):బీర్కూర్ మండల కేంద్రంలోని ఉదృతంగా ప్రవహిస్తున్న మంజీర నది నీ పరిశీలించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల డిసిసిబి ఛైర్మెన్ పోచారం భాస్కర్ రెడ్డి. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ నుండి అతిభారీ వర్షాల కారణంగా నిజాంసాగర్ డ్యాం 20 గేట్లు ఎత్తడం తో వాటికి తోడు కౌలాస్ ప్రాజెక్ట్ నీళ్ళు తోడు కావడం తో మంజీర నది ఉదృతంగా ప్రవహిస్తుంది. పరివాహక ప్రాంతం లో ఉన్న గ్రామాల బీర్కూర్,పోతంగల్,సుంకిని గ్రామాలను పరిశీలించిన ఆయన అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావదని పంట పొలాల్లోకి ఇప్పుడే వెళ్ళాదని ఆయన సూచించారు. పోచారం భాస్కర్ రెడ్డి బీర్కూర్ మంజీర నది పైన పరిశీలించిన భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమం లో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ గా ఏ. మారుతి ప్రసాద్



రామగుండం మండలం, రిపోర్టర్– (శుభోదయం న్యూస్): రామగుండం నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ గా ఎ . మారుతి ప్రసాద్ గురువారం భాద్యతలు స్వీకరించారు. గతంలో జగిత్యాల , మంచిర్యాల , ఆదిలాబాద్ , హుజూర్ నగర్ తదితర మునిసిపాలిటీలలో కమిషనర్ గా పని చేసి గ్రేడ్ -1 మునిసిపల్ కమిషనర్ గా కొనసాగుతూ పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న ఆయనను ప్రభుత్వం జి. ఓ .ఆర్ టి నెం 409 తేదీ : 20.08.2025 ద్వారా రామగుండం నగరపాలక సంస్థకు బదిలీ చేసింది. రామగుండం నగర పాలక సంస్థ సెక్రెటరీ గా ఎం . ఉమా మహేశ్వర్ రావు , అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ గా పి. వెంకటేశ్వర్లు కూడా ఇటీవల భాద్యతలు స్వీకరించారు.

## రక్తదానం (బ్లడ్ డొనేట్) చేసి పలువురికి ఆదర్శంగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు చిట్టవేణి వేణు.



గోదావరిఖని టౌన్, రిపోర్టర్– (శుభోదయం న్యూస్): గవర్నమెంట్ హాస్పటల్ లో ఒక పేషెంట్ కి అత్యవసరంగా రక్తం అవసరం ఉందని తెలిసిన వెంటనే లింగయ్య అనే ఆర్థోపెడిక్ పేషెంట్ కి ఆపరేషన్ ఉన్నందున స్పందించి హాస్పటల్ కి వెళ్ళి బ్లడ్ డొనేట్ చేసిన బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు చిట్టవేణి వేణు

## భారీ వర్షాల నేపథ్యంలో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### -జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కమిషనర్ (ఎఫ్ ఎ సి) జె. అరుణ శ్రీ




గోదావరిఖని టౌన్, రిపోర్టర్– (శుభోదయం న్యూస్):
భారీ వర్షాల నేపథ్యంలో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) %ഥ% కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ తెలిపారు. కంట్రోల్ రూమ్ 24 గంటలు పని చేస్తుందని తెలిపారు. సహాయం అవసరమైన వారు టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 8927 లేదా 9603666444 లేదా వాట్సాప్ సెల్ నెం 9392483959 లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే మున్సిపల్ సిబ్బంది తక్షణమే స్పందించి సమస్య పరిష్కరానికి చర్యలు తీసుకుంటారని అన్నారు.

# గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



### ఆసుపత్రి వర్గాలకు ఒక్కసారిగా దడ పుట్టించిన ఎమ్మెల్యే

రామగుండం మండలం, రిపోర్టర్–(శుభోదయం న్యూస్): గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీంతో ఆసుపత్రి వర్గాలు ఒక్కసారిగా హడలి పోయాయి. ఆసుపత్రిలో ఉన్న అన్ని విభాగాలను ఆయన పరిశీలించారు. వివిధ విభాగాలలో ఉన్న పేషంట్లను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వైద్యం ఏ విధంగా అందుతుందని పర్యవేక్షించారు. దీంతో ఆసుపత్రి వర్గాలు ఒక్కసారిగా చెమటలు కక్కుకున్నాయి. ఆసుపత్రి రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజు వెంటనే ఎమ్మెల్యేను కలిసి అన్ని విభాగాలను చూపించారు. ఆస్పత్రి లో ఉన్న పరిస్థితులను ఎమ్మెల్యే కు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఏ ఒక్కరికి వైద్యపరంగా ఇబ్బందులు ఉండకూడదని ఖరాఖండిగా వైద్యులకు సూచించారు. 24 గంటలు వైద్య సేవలు అందించాలని వైద్యులకు, ఆసుపత్రి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కొత్తగా నిర్మాణం జరుగుతున్న ఆసుపత్రి భవన నిర్మాణాలను పరిశీలించారు. పూర్తి నాణ్యతతో నిర్మాణపు పనులు జరగాలని సదరు కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి జాప్యం జరిగిన... లోపాలు జరిగిన ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు ఉన్నారు.

# ఐఫోన్‌ల తయారీలో ఆంధ్రప్రదేశ్ భాగం

## -కుప్పంలో హిందాల్కో భారీ పెట్టుబడి!

కుప్పం, (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లోని కుప్పం ప్రాంతం త్వరలో ఒక కొత్త పారిశ్రామిక విప్లవానికి వేదిక కాబోతోంది. ప్రపంచంలోని అతిపెద్ద అల్యూమినియం తయారీ సంస్థల్లో ఒకటైన హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఇక్కడ రూ. 586 కోట్లతో ఒక అత్యాధునిక అల్యూమినియం ఎక్స్‌ట్రూజన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది.
ఈ ప్లాంట్ ప్రత్యేకత ఏమిటంటే, ఇది కేవలం అల్యూమినియం ఉత్పత్తులను మాత్రమే కాదు, యాపిల్ సంస్థకు చెందిన ఐఫోన్‌ల ఛాసిస్ (బాడీ) లను ప్రత్యేకంగా తయారు చేస్తుంది.
హిందాల్కో: ఒక ప్రపంచ స్థాయి దిగ్గజం
ఆదిత్య బిర్లా గ్రూప్ లో ఒక ప్రముఖ సంస్థ అయిన హిందాల్కో, అల్యూమినియం మరియు రాగి ఉత్పత్తుల తయారీలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. ఈ సంస్థ 1958లో స్థాపించబడింది. కేవలం భారతదేశానికే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో దీని వ్యాపార కార్యకలాపాలు విస్తరించి ఉన్నాయి. ఆటోమొబైల్స్, విమానాలు, ప్యాకేజింగ్ మరియు ఎలక్ట్రానిక్స్ వంటి అనేక రంగాలకు ఈ సంస్థ కీలకమైన ఉత్పత్తులను అందిస్తుంది. లక్షల కోట్ల టర్నోవర్ కలిగిన ఈ సంస్థ, ప్రపంచవ్యాప్తంగా వేలమందికి ఉపాధి కల్పిస్తోంది.
ఆంధ్రప్రదేశ్ పాత్ర మరియు స్థానిక ప్రాముఖ్యత
కుప్పంలో హిందాల్కో చేస్తున్న ఈ భారీ పెట్టుబడి వల్ల ఆంధ్రప్రదేశ్ యాపిల్ గ్లోబల్ సప్లై చైన్ (%ూజుూజుూశ్రీ%'%ం స్త్రీశీఎజ్ఞీ ంబజుూజుూశ్రీఎ ఎజ్ఞుబఊ%) లో ఒక కీలకమైన భాగం కాబోతోంది. ఈ ప్లాంట్ నిర్మాణం ద్వారా సుమారు 613 ఉద్యోగాలు లభించనున్నాయి. ముఖ్యంగా, కుప్పం భౌగోళికంగా బెంగళూరు మరియు చెన్నై వంటి ప్రముఖ పారిశ్రామిక నగరాలకు దగ్గరగా ఉండటం, చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహించడం వలన ఇది పెట్టుబడులకు ఆకర్షణీయమైన కేంద్రంగా మారుతోంది.
ఈ ప్రాజెక్ట్ కేవలం ఉద్యోగాల కల్పనకే పరిమితం కాదు. ఇది భారతదేశం "మేక్ ఇన్ ఇండియా" మరియు "మేక్ ఫర్ ది వరల్డ్" లక్ష్యాలకు అనుగుణంగా, కీలకమైన విడిభాగాలను ఉత్పత్తి చేసే దిశగా ఒక ముందడుగు. గతంలో విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ఐఫోన్ విడిభాగాలను ఇప్పుడు భారతదేశంలోనే తయారు చేయడం అనేది దేశ పారిశ్రామిక అభివృద్ధికి, సాంకేతిక పురోగతికి ఒక గొప్ప సంకేతం.




హిందాల్కో లాంటి ప్రపంచ స్థాయి సంస్థ పెట్టుబడి పెట్టడం వల్ల, ఈ ప్రాంతం మరిన్ని టెక్ పెట్టుబడులకు కేంద్రంగా మారే అవకాశం ఉంది. ఈ పరిణామం భారతదేశం యొక్క తయారీ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతుంది.
కుప్పం ఇక యాపిల్ రేంజ్ గ్లోబల్ బ్రాండ్!

# బషీర్ బాగ్ విద్యుత్ ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు జోహార్లు



తలుపుల, (శుభోదయం న్యూస్): తలుపుల మండలం, ఏఐవైఎఫ్ సత్యసాయి జిల్లా సహాయ కార్యదర్శి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆగష్టు28బి2000 సంవత్సరం విద్యుత్‌బిఛార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా షహీద్ చౌక్ (బషీర్ బాగ్) వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరుల 25వ వర్ధంతి సందర్భంగా నివాళులు విద్యుత్ ఉద్యమ అమర వీరులారా! ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచబ్యాంకు ఆదేశిత ప్రభుత్వ విధానాల వ్యతిరేక పోరాటంలో ప్రజల కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన మీకు మా విప్లవ జోహార్లు.మీ త్యాగాలను వృధా కానివ్వబోమని మీరు చూపిన సమరశీల బాటలో రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్న మోదీ - ఆదానీ అనుకూల విద్యుత్ సంస్కరణలు, పెంచిన విద్యుత్ చార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్లు, తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని ప్రతిజ్ఞ చేపడతాం. జోహార్‌బికామ్రేడ్‌బిరామకృష్ణబివిష్ణువర్ధన్ రెడ్డిబిబాలస్వామి ఈరోజు వీళ్ళకి సంతాపవనం పలుకుతూ వీళ్ళ ఆశయాలను కాపాడుతామని విజ్ఞప్తి చేశారు

# వ్యవసాయ అధికారి భారతి అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం



తనకల్లు, (శుభోదయం న్యూస్):
తనకల్లు మండలంలోని ఎగువబత్తినపల్లి లో వ్యవసాయాధికారి భారతి అధ్యక్షతన పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో తక్కువ పెట్టుబడి తో అధిక ఆదాయం ఇచ్చే మల్బరీ సాగు లాభదయకం గా ఉంటుందని సెరికల్చర్ అసిస్టెంట్ అరుణమ్మ తెలిపారు. రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటని పరిశీలించడం జరిగింది. మొక్కజొన్నలో కతెర పురుగు ఆశించడం వలన దిగుబడి మీద అధిక ప్రభావం ఉంటుంది కాబట్టి ఈ నివారణ కొరకు రైతులు ఫ్లోరేట్ గుళికలి మరియు ఏమమేక్టిన్ %ఎవఅఓక్ష్‌వ% మందులు వాడి నివారించవచ్చని తెలిపారు.వేరుశెనగ పంట పూత దశలో ఉన్నప్పుడు జిప్సం ఎకరాకు 4 బస్తాలు వాడడం వలన దిగుబడి పెరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏవో భారతి, వి ఎస్ ఏ అరుణమ్మ రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం..?

### కారంపూడి నుండి అక్రమంగా తరలిపోయిన ఎరువులు
### బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద పట్టుబడిన ఎరువుల వాహనాలు



కారంపూడి, (శుభోదయం న్యూస్ ):
కారంపూడి నుండి తెలంగాణ రాష్ట్రానికి యూరియా తరలిస్తుండగా బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలలో వెలుగు చూశాయి. కారంపూడి వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యదర్శి సాంబశివరావుకు అధికారులు ఫోన్లో విచారించారు. అధికారులు కారం పూడి లోని వెంకట సత్యనారాయణ కమర్షియల్ కార్పొరేషన్ అని ఎరువుల షాపుల నుంచి తీసుకు వెళుతున్నట్టు తెలుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా కొరత లేకుండా చేస్తామని ప్రతి రైతుకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే అమ్మకాలు జరిగేలా చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇచ్చినప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా తనిఖీలు చేపడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు మార్కెట్లో యూరియా ధర రూ 266 రూపాయలకు అమ్మవలసి ఉండగా ఎరువుల షాపుల యజమానులు 400 నుంచి 500 వరకు అమ్ముతూ రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నారు ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో ఇటీవల కురిసిన వర్షాలకు సాగర్ కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేయగా రైతులు తమ వేసుకోవాల్సిన పంటలపై దృష్టి పెట్టారు. మండలంలో రైతులు సుమారు 100 హెక్టార్లు వరి పంటకు నార్లుపోసి ద్వారా నాట్లు వేసుకుంటున్నారు 2000 హెక్టార్లో మిర్చి పంటకు సైతం నర్సరీల ద్వారా నారుమలను తెచ్చుకొని నాటుకుంటున్నారు ఇప్పటికే రైతులు బలం కోసం ఎరువుల తీసుకెళ్లేందుకు ఎరువుల షాపుల వద్దకు క్యూ కడుతున్నారు. ఇదే అదునుగా భావించిన ఎరువుల షాపుల వ్యాపారులు ప్రభుత్వ నిర్ణయం కాకుండా అధిక ధరలకు అమ్ముతూ లాభార్జన గడిస్తున్నారు. పట్టుబడిన ఎరువులు షాపులో వ్యవసాయ శాఖ అధికారులు రికార్డులను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మండల వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని సూచన చేశారు వ్యవసాయ శాఖ అధికారి పి నరసింహారావు సమాధానం ఇస్తూ యూరియా అధికదారులకు అమ్మకాలు జరగటం లేదని గిడ్డంగులలో కూడా నిలవలు లేవని సమాధానం తెలిపారు అయితే కారంపూడి నుండి తెలంగాణ రాష్ట్రానికి తరలింపు పోతున్న యూరియా కట్టలు ఎక్కడినుండి వచ్చాయని మండల రైతులు ప్రశ్నిస్తున్నారు ఎమ్మెల్యే కూడా అధికారులు తప్పుదు సమాధానంతో మభ్యపెడుతున్నారు జిల్లా ఉన్నత వ్యవసాయ శాఖ అధికారులు మండల శాఖ అధికారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది వేచి చూడాలి.

# బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప కలిసిన కూటమి నాయకులు..



బద్వేల నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం బద్వేల్ అర్బన్ సిఐ గా నూతన చార్జ్ తీసుకున్న లింగప్ప గారిని కూటమి నాయకులు సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు 9వ వార్డు ఇన్చార్జ్ మస్తాన్ బాబు టిడిపి సీనియర్ నాయకులు లకడి విజయ్ తొమ్మిదవ వార్డ్ జనసేన ఇన్చార్జి చిన్న సుబ్బారావు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# రాష్ట్రపతి ద్రౌపది మురుగన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పాలకొలను రమణారెడ్డి

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్):
మన తెలుగు తేజం ఆర్మీ నావికాదళంలో కోస్ట్ గార్డెన్ గా పనిచేస్తూ. ఆగష్టు 15 రాష్ట్రపతి ద్రౌపతి మురన్. గారి ద్వారా సిజిని అవార్డు పొందిన పాలకొలను రమణారెడ్డి గారిని వారి స్వగ్రామం కొండపేటలో కలిసి వారికి వారి తల్లిదండ్రు లు పాలకొలను నారాయణరెడ్డి %ం% వీరమ్మ.. రమణారెడ్డి గార్లను ఘనంగా సన్మానించిన వైసిపి సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోలిరెడ్డి నాగార్జున రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నావికా దళములు పనిచేస్తూ భారతదేశానికి చెందిన ఏడు మంది జాలర్లు ను పాకిస్తాన్ సైన్యం పట్టుకొని తీసుకొని పోతుంటే రమణారెడ్డి ప్రాణాలకు తెగించి భారత జాలర్లను వారి చెర నుండి విముక్తి చేసినందుకు రాష్ట్రపతి ద్రౌపది మురన్. అవార్డు ప్రకటించడం మన తెలుగు వానిగా వైయస్సార్ కడప జిల్లా కలసపాడు మండలం కొండపేట గ్రామంలో జన్మించడం మన ప్రాంత ప్రజలందరికీ గర్వకారణమని ఆయన అన్నారు కావున దేశం కోసం తన ప్రాణాలను తెగించి జాలర్లు ను కాపాడిన. పాలకొలను రమణారెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారి కుటుంబానికి కుటుంబానికి అన్ని విధాల సహాయం చేయాలని పార్టీలకతీతంగా కుల మతాలతో అందరూ గుర్తించాలని సామాన్య బీద రైతు కుటుంబాల్లో జన్మించి . దేశానికి పేరు ప్రతిష్టలు తెచ్చిన మన తెలుగు తేజాన్ని గుర్తింపు తేవాలని పార్టీలకతీతంగా అందరూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ద్వారా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అదేవిధంగా కృషి చేయాలని. అదే రమణారెడ్డి ప్రమాదవశాత్తు ఏదైనా జరిగి ఉంటే అందరూ వచ్చి ఘనంగా వీడ్కోలు పలికే వారిని కానీ వారి తల్లిదండ్రుల అదృశ్యం కొద్ది బ్రతికి బయటపడ్డారని. అదే ఉత్తరాది రాష్ట్రాల్లో పుట్టి ఇటువంటి సంఘటన జరిగి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం .కేంద్ర ప్రభుత్వం .కోట్ల రూపాయలు ఇచ్చి ఘనంగా సన్మానించే వారిని. మన ఆంధ్రప్రదేశ్లో వైఎస్ఆర్ కడప జిల్లా మారుమూల ప్రాంతంలో జన్మించినందువల్ల తగిన గుర్తింపు ఆదరణ లేదని నాగార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా నాయకులు యువకులు ఆ ప్రాంతానికి చెందిన వివిధ ప్రాంతాల్లోప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న ఉపాధ్యాయులు ఇతర డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న వారు మరియు బంధువులు కూడా ఘనంగా సన్మానించడం జరిగింది



# వికలాంగుల హక్కుల పోరాట సమితి ర్యాలీ



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్):
వికలాంగుల హక్కుల పోరాట సమితి 18 వ అవిర్భవ దినోత్సవం సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలోని బస్టాండు సెంటర్ లో ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో వికలాంగులు వారి వాహనాలతో పోలీస్టేషను సెంటర్ నుంచి వైఎస్ఆర్ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాటసమితి అధ్యక్షులు గుమ్మా రాజయ్య మాట్లాడుతూ మా ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి స్థాపించి 18 సంవత్సరములు పూర్తి అయిందని సంఘం ద్వారా దివ్యాంగుల కోసం నిరంతరం పోరాటాలు సేవా కార్యక్రమాలు చేసి చాలా సమస్యలు, సాధించుకున్నామని పెర్కొన్నారు ... వికలాంగులను సకలాంగులు వివాహం చేసుకుంటే 1.5 లక్ష రూగా పెంచడం జరిగినదని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే 3 నీలర్ చక్రాల మోటారు బండ్లు మండలం లోని ప్రతి వికలాంగుడి దరికి ఉచితంగా చేరే విధంగా ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి త్రీవీలర్ చక్రాల మోటార్ బండ్లు ఇప్పించడం జరుగుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో గుమ్మా రాజయ్యతో పాటు పలువురు వికలాంగులు పాల్గొన్నారు.

# ఘనంగా వినయకచవితి వేడుకలు

కారంపూడి, (శుభోదయం న్యూస్): మండలంలో వినాయక చవితి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. గ్రామాలలోని వాడవాడల్లో ఉత్సాహంగా వినాయకుని విగ్రహాలు ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్న చిన్న మండపాలు నుండి పెద్ద మండపాలను ఆయా కమిటీ సభ్యులు ఏర్పాటు చేసుకొని వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు . ప్రజలు గణనాధుని విగ్రహాలను కళాత్మకంగా అలంకరించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. కారం పూడిలోని ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్ లో గణేష్ నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గాంధీ బొమ్మ సెంటర్లోని శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో 49 వ గణేష్ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఎన్ ఎస్ పి కాలనీలో గణేష్ గుడ్డి వద్ద కాలనీ వాసులు గణేష్ ఉత్సవాలు జరిగాయి. అంకా లమ్మ గుడ్డి వద్ద కాపు సంఘ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరిగాయి. చిత్తపల్లి, ఒప్పిచర్ల, పెద్దకొద మగుండ్ల, ఇనుపరాజుపల్లె, కాచవరం తదితర గ్రామాలలో గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గణనాథున్ని ప్రత్యేకంగా అలంకరించి పూజ కార్యక్రమాలలో పలువురు దంపతులు పాల్గొన్నారు. ప్రత్యేక శంక నాదాలు మంగళ వాయిద్యాలు భజన బృందాలతో గణేష్ మండపాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. గణేష్ మహారాజుని భక్తులు దర్శించుకున్నారు. మండపాల వద్ద పోలీసులు శాంతి భద్రతల కోసం నిఘా ఏర్పాటు చేశారు. విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ



అధికారులు చర్యలు తీసుకున్నారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆయా కమిటీ సభ్యులు ఏర్పాటు చేసి మండపల వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు



# కుప్పలు కుప్పలుగా నిషేధిత ప్లాస్టిక్

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా చింతలపూడి మెయిన్ రోడ్డులో వేగి లింగేశ్వర చెరువు వద్ద వైన్స్ షాప్ దగ్గర నిషేధిత ప్లాస్టిక్ కుప్పలు కుప్పలుగా పడివున్న పరిస్తితి కనపడుతుంది. ప్లాస్టిక్ వాడకం వలన పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ప్రభుత్వ అధికారులు పదేపదే చెపుతున్నప్పటికీ వీరిలో మార్పు రావటంలేదు. వాడిన ప్లాస్టిక్ ధ్వంసం చేసిన పరిస్తితి కూడా కనిపించుటలేదు. కాలుష్య నియంత్రణ విభాగం చర్యలు తీసుకోవాలని దీనిపై అధికారులు స్పందించాలని నిషేధించబడిన ప్లాస్టిక్ వాడని నగర పంచాయతీగా తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

# దశ దిన కర్మలకు శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ ఆర్ధిక సహాయం

**-బాధిత కుటుంబానికి ఐదు వేల రూపాయలు అందజేసిన శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ సభ్యురాలు కొమరం ధనలక్ష్మి**

మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్): మంగపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన కర్రి పుల్లయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించాడు.రోజువారీ హామాలీ పని చేస్తూ జీవనం గడిపే కర్రీ పుల్లయ్య చనిపోవడం తో వారి కుటుంబం దశ దిన కర్మలు చేయుటకు తీవ్ర ఇబ్బంది పడుతుంటే స్థానికులు శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ కు సమాచారం అందిచగా శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ ఛైర్మెన్ బాడిశ నాగరమేష్ వెంటనే స్పందించి ట్రస్ట్ సభ్యురాలు కొమరం ధనలక్ష్మి చే బాధిత కుటుంబానికి ఐదు వేల రూపాయలు అందజేసి వారి కుటుంబాన్ని ఓదార్చి,అందజేశారు.ఆపదలో వున్నా బాధిత కుటుంబానికి అడగగానే అండ గా నిలిచిన శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో స్థానికులు కర్రి శ్రీను, జానపట్ల జయరాజు,జై భీమ్ రామ్మోహన్, కర్రి చందు,కరకపల్లి సత్యం,కర్రి వెంకటేశ్వర్లు,సాయి,కర్రి వెంకన్న,రాములు తదితరులు పాల్గొన్నారు.





## విభిన్న ప్రతిభావంతులకు శుభవార్త చెప్పిన కూటమి ప్రభుత్వం

ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా స్థానిక చింతలపూడిలో వికలాంగుల పెన్షన్ విషయంలో 40% కన్నా మించి వైకల్యం కలిగి సదరం సర్టిఫికెట్ ఉన్న వారి కి పెన్షన్ యధావిధిగా ఇవ్వవలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటివరకు వికలాంగు పెన్షన్ తీసుకుంటున్న వారి వైకల్యం 40 శాతం కు మించి ఉంటే వారి పెన్షన్ ను యధావిధిగా కొనసాగించాలంటూ ఆదేశాలు జారీ చేసింది.కావున పెన్షన్ తీసుకుంటున్న విభిన్న ప్రతిభావంతులైన సోదర సోదరీమణులు ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ నియోజకవర్గ ప్రజలకు భరోసా ఇచ్చారు.

## విద్యుత్ సంస్కరణకు వ్యతిరేకంగా బషీర్బాగ్ పోరాట స్ఫూర్తితో పోరాడాలని వామపక్షాలు పిలుపు




ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా చింతలపూడి స్థానిక సిపిఐ కార్యాలయం నందు విద్యుత్ అమరవీరుల ప్రతిజ్ఞ దినం సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా వామపక్ష నాయకులు ఈ ప్రతిజ్ఞను చేశారు. విద్యుత్ ఉద్యమ అమరవీరులారా ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచ బ్యాంకు ఆదేశిత ప్రభుత్వ విధానాల వ్యతిరేక పోరాటంలో ప్రజల కోసం తృణప్రాయంగా ప్రాణాలపించిన మీకు విప్లవ జోహార్లు నీ త్యాగాలను వృధా కానివ్వబోమని మీరు చూపిన సమరసిల బాటలో రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్న మోదీ ఆదాని అనుకూల విద్యుత్ సంస్కరణలు పెంచిన విద్యుత్ చార్జీలు ట్రూవాప్ చార్జీలు స్మార్ట్ మీటర్లు తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని వాము పక్ష నాయకులు ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ పి పాండురంగారావు ఆర్వీఎస్ సత్యనారాయణ డి సత్యనారాయణ సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు మండల కమిటీ సభ్యులు కంచర్ల గురవయ్య సహాయ కార్యదర్శి దంతా కృష్ణ తో ర్లపాటి రాజు తాడిగడప మాణిక్యాలరావు మోర్తా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మంత్రి సత్యకుమార్ హామీ

ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్) : ధర్మవరం,రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. హిందూపురం డివిజన్ ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు రాజగోపాల్ ఆరోగ్య పరిస్థితి గురించి చర్చించడానికి ధర్మవరం ఏపీయూడబ్ల్యూజే రెవెన్యూ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు చింతకాయల పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి డి. బాబు గురువారం మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో కలిశారు. రాజగోపాల్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని వివరించిన ఏపీయూడబ్ల్యూజే కమిటీ, సహకారంగా సేకరించిన రూ.25,000 ఆర్థిక సహాయాన్ని మంత్రి చేతుల మీదుగా అందజేసింది. అనంతరం రాజగోపాల్ అనారోగ్య పరిస్థితిని స్వయంగా తెలుసుకున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు చలించిపోయారు. ఆయన ఆరోగ్యం ఎప్పటి నుంచి బలహీనమవుతోందో, ప్రస్తుత దశ ఏంటో, చికిత్స కోసం ఖర్చవుతున్న వ్యయాలు ఎలా ఉన్నాయో ఆరా తీశారు. ఆర్థిక పరిస్థితి కష్టంగా ఉన్న విషయాన్ని తెలుసుకున్న మంత్రి, తన వ్యక్తిగత వంతు సహాయంగా మరో రూ.25,000 అందజేసి ఉదారత చాటుకున్నారు. దీంతో ఏపీయూడబ్ల్యూజే తరఫున రూ.25,000తో పాటు, మంత్రి తరఫున రూ.25,000 మొత్తం రూ.50,000 ఆర్థిక సహాయం బాధితుడు రాజగోపాల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు ప్రస్తావించిన పలు సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. అర్హులైన పాత్రికేయులందరికీ ఇంటి పట్టాల పంపిణీకి ఏర్పాట్లు వేగవంతంగా జరుగుతున్నాయని, ఈ విషయంలో ముఖ్యమంత్రి స్వయంగా సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాగే జర్నలిస్టులకు అక్రిడిటేషన్ మరియు ఇంటి స్థలాల కేటాయింపుపై ముఖ్యమంత్రి తరచూ చర్చలు జరుపుతున్నారని వెల్లడించారు. విలేఖరుల రైల్వే ప్రయాణానికి 50 శాతం సబ్సిడీ పాస్ సౌకర్యం కల్పించడానికి ప్రత్యేక చర్చలు జరిపినట్లు, దీనిపై ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకోనుందని తెలిపారు. పాత్రికేయులకు ఉచిత వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ ప్రతిపాదనపై ఇప్పటికే ముఖ్యమంత్రితో చర్చలు జరిగాయని, త్వరలో ఈ పథకం అమలులోకి వస్తుందని అన్నారు. ధర్మవరం ఏపీయూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ నిర్మాణానికి స్థలం కేటస్తామన్నారు, ఇందుకు సంబంధించి స్థలాన్ని గుర్తించడానికి మరియు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహణకు తక్షణ చర్యలు ప్రారంభించాలని ఆయన నియోజకవర్గ ఇన్‌చార్జి హరీష్ బాబుకు సూచించారు. పాత్రికేయుల అభ్యర్థన మేరకు త్వరలోనే ధర్మవరం పట్టణంలో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తాము ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జీ.వి నారాయణ, జిల్లా అధ్యక్షులు చింతకాయల పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి డి. బాబు, సీనియర్ నాయకులు భుజంగరావు జిల్లా



ఉపాధ్యక్షులు జయనందన్ రెడ్డి, ధర్మవరం ఉపాధ్యక్షులు గోల్డ్ ప్రసాద్, విశాలాంధ్ర రాఘవ, జిల్లా నాయకులు జయశంకర్,కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



# మొలకల చెరువు మండల నందు సబ్ స్టేషన్ దగ్గర నిరసన

మొలకల చెరువు, (శుభోదయం న్యూస్): హైదరాబాద్ బషీర్బాగ్ పోరాటాలు దీటుగా స్మార్ట్ మీటర్ రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ స్టేట్ కాల్స్ పిలుపుమేరకు అన్నమయ్య జిల్లా తమ్మాలపల్లి నియోజకవర్గం ములకలచెరువు మండల సమితి భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాలతో మొలకల చెరువు మండల నందు సబ్ స్టేషన్ దగ్గర నిరసన తెలియజేస్తూ మొలకల చెరువు మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సంజనప్ప మాట్లాడుతూ నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆగస్టు 28వ తారీఖున 2000 సంవత్సరం బషీర్బాగ్ విద్యుత్ చార్జీలు తగ్గించాలని చేసిన పోరాటాల్లో అప్పుడు ఉన్న టిడిపి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు విద్యుత్ ఛార్జీల పెంచడంతో భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపుమేరకు నాడు చేసిన పోరాటంలో పోలీసుల తుపాకుల కాలుపులతో అసువులు బాసిన అమరవీరుల ఫలితం వృధా కాకుండా ఈనాడు స్మార్ట్ మీటర్లు రద్దు చేసే వరకు అమరవీరుల ఆశయాలు కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ అసువులు బాసిన అమరులకు నివాళులర్పిస్తూ కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ఊడిగం చేస్తున్నటువంటి కూటము ప్రభుత్వానికి సిగ్గుచేటుగా ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ తెలియజేస్తున్నాం దేశానికి రైతే రాజు అని దేశానికి రైతే ఎన్నుముఖాన్ని నాడు చెప్పిన ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తరువాత బోరుబావులకు విద్యుత్తు స్మార్ట్మీటర్ల పేరుతో మోయలేని భారాలు మోపుతూ రైతులు నడ్డికిరిస్తున్న ప్రభుత్వాలని సూపర పరిపాలనని చెప్పుకోవటానికి సిగ్గుచేటుగా ఉంది ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన మోహన్ రెడ్డి రైతులు నడ్డి బిరుస్తున్నాడని స్పాట్ మీటర్లు పగలగొడతామని చెప్పిన మాటలు ఏమయ్యాయి అని అడుగుతున్నాం ఈనాడు కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గాల హక్కులను కాలు రాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సిగ్గు లేదని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా సంఘాలు అడుగుతున్నాం స్మార్ట్ మీటర్లు విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని మండల సహాయ కార్యదర్శి నిజాంద్దీన్ మాట్లాడుతూ సూపర్ పరిపాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని గొప్పలు చెప్పుకోవడం తప్ప అభివృద్ధిలో శూన్యమని అన్నారు రైతు సంఘం నియోజకవర్గ సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ సంవత్సరానికి 20,000 ఇస్తామని చెప్పి ఇప్పుడు రాష్ట్రములో 46 లక్షల మంది రైతాంగమని ఈరోజు రైతులకు మొండి చెయ్యి చూపిస్తున్నది చేతగాని ప్రభుత్వాలు సిగ్గుచేటని మాట్లాడారు ఏఐ



ఎస్ఎఫ్ గణేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎల్కేజీ నుండి ఉన్నత చదువుల వరకు బాధ్యత ప్రభుత్వాలదేనని నాడు చెప్పిన మాటలు నీటి మూటలుగా మిగిలాయని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పార్టీ సభ్యులు ప్రజా సంఘాలు మహిళలు శంకరమ్మ పాపులమ్మ రాధిక సుబ్బన్న రెడ్డప్ప ముత్తన్న గంగులప్పా అశోక్ కుమార్ రమణప్ప ఎల్లప్ప మరి కొంతమంది పాల్గొన్నారు

# ఎమ్మెల్యే రోషన్ కుమార్ చొర్వతో ముక్కంపాడు రహదారికి విముక్తి



ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా చింతలపూడి మండలం,ముక్కంపాడు రోడ్డు త్వరగా వేయండి, అధికారులకు ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆదేశాలు...రోడ్డు లేక, వర్షం వస్తే రాకపోకలకు బంద్ ఇబ్బందులు ఎమ్మెల్యే దృష్టికీ తీసుకువెళ్లిన ముక్కంపాడు గ్రామస్తులు రోడ్డుకి విముక్తి,నాయకులతో మాట్లాడి ముందు రోడ్డు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు రోడ్డుకి విముక్తి కలగాటంతో ఇచ్చిన మాట జవదాటిని ఎమ్మెల్యే అని ముక్కంపాడు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ధర్మవరం పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యల పరిష్కారం

## - రూ.2.54 కోట్ల నిధుల మంజూరు- మంత్రి సత్య కుమార్ యాదవ్

ఉమ్మడి,అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర "(శుభోదయం న్యూస్) : ధర్మవరం పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యల నుండి శాశ్వత పరిష్కారం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ (మ%డ%ఉడ్) మెమో %చీశీ. 2945970/×%1/2025, తేదీ 28-08-2025 ప్రకారం, ధర్మవరం పట్టణ తాగునీటి సరఫరా ప్రాజెక్ట్ కోసం ?2,54,64,746/- కోట్ల నిధులను మంజూరు చేసినట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, "నా ధర్మవరం పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యల నుండి శాశ్వత పరిష్కారం కల్పించడం నా ప్రథమ కర్తవ్యం. ధర్మవరం పట్టణం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో, గత కొన్నేళ్లుగా తాగునీటి సమస్యలు తీవ్రంగా ఎదురవుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు నేను నిరంతరం రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి, ప్రతి దశలో కృషి చేశాను. ఆ కృషికి ఫలితంగా ఈ నిధులు మంజూరు అయ్యాయి" అని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా కలాజ్యోతి సర్కిల్ నుండి ఎర్రగుంటలోని 300 %సొా%సాంప్ వరకు పాత ఏసీ పైపులైన్ తొలగించి, కొత్తగా 300 మి.మీ డి ఐ %ఖ%9 క్లియర్ వాటర్ పంపింగ్ మెయిన్ పైపులైన్ వేయనున్నట్లు తెలిపారు. ఈ పైపులైన్ అమలులోకి రాగానే పట్టణంలోని అన్ని కాలనీలు, కొత్త విస్తరణ ప్రాంతాలు సహా, ప్రతి ఇంటికి తగినంత శుద్ధమైన తాగునీరు అందేలా మౌలిక వసతులు బలోపేతం కానున్నాయి. మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ పనులకు కావలసిన నిధుల్లో 50% ధర్మవరం మున్సిపాలిటీ జనరల్ ఫండ్స్ నుండి, మిగిలిన 50% నిధుల ద్వారా వినియోగించనున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన ప్రారంభించి, వేగంగా పూర్తి చేయడం ద్వారా ధర్మవరం ప్రజలకు తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.



మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం పట్టణ ప్రజలకు హామీ ఇస్తూ, "ప్రతి కుటుంబానికి శుద్ధమైన తాగునీరు అందించడం మా కట్టుబాటు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ ఎల్లప్పుడూ ధర్మవరం అభివృద్ధికి తోడ్పడుతుంది. ధర్మవరం అభివృద్ధి కోసం మేము చేపట్టిన ప్రతీ ప్రాజెక్ట్ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే దిశగా ముందడుగు వేస్తోంది" అని అన్నారు.

## ధర్మవరం పట్టణ అభివృద్ధి, స్వయం సహాయక సంఘాల బలోపేతంపై.....

# మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్షా సమావేశం

ఉమ్మడి,అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్):-ధర్మవరం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి, సత్యకుమార్ యాదవ్ ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ) టీమ్‌తో సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో మెప్మా %ూణ%లు, %జూ%లు, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వ పాలనలో స్వయం సహాయక సంఘాలకు అన్యాయం జరిగిందని, అప్పటి పాలకులు సరైన దృష్టి పెట్టకపోవడం వల్ల అభివృద్ధి కుంటుపడిందని గుర్తు చేశారు. అయితే, ప్రస్తుత కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ధర్మవరం పట్టణంలోని స్వయం సహాయక సంఘాలకు ?113 కోట్ల భారీ రుణాలు మంజూరు చేయడం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనకు కొత్త దారులు తెరవబడ్డాయని తెలిపారు. సమావేశంలో ధర్మవరం పట్టణంలోని 2,488 స్వయం సహాయక సంఘాల స్థితిగతులపై సమీక్ష చేపట్టారు. వీటిలో 25,404 మంది సభ్యులు ఉన్నారని, కులవారీగా పరిశీలిస్తే బీసీ సంఘాలు 1,765 %-% 17,967 సభ్యులు, ఓసీ సంఘాలు 305 %-% 3,137 సభ్యులు, ఎస్సీ సంఘాలు 96 %-% 979 సభ్యులు, ఎస్టీ సంఘాలు 33 %-% 344 సభ్యులు, ఇతర వర్గాలు 289 %-% 2,977 సభ్యులు ఉన్నారని వివరించారు. గ్రేడింగ్ ప్రకారం 2,280 సంఘాలు %శూ% గ్రేడ్, 177 సంఘాలు %దీ% గ్రేడ్, 10 సంఘాలు %జ% గ్రేడ్, 21 సంఘాలు %ణ% గ్రేడ్ కింద ఉన్నాయని వెల్లడించారు. మంత్రి బ్యాంకు రుణాల పురోగతిని కూడా సమీక్షించారు. 2019-20 నుంచి ఇప్పటివరకు ధర్మవరం పట్టణంలోని సంఘాలకు మొత్తం ?325.47 కోట్ల రుణాలు మంజూరు కాగా, వాటిలో 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే సుమారు ?113 కోట్లు అందించడమే ప్రత్యేకత అని అన్నారు. సంఘాలు సమయానికి రుణాలను తిరిగి చెల్లించేందుకు కృషి చేయాలని, రికవరీ రేటును పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా, ధర్మవరం పట్టణంలోని వీధి విక్రయదారుల (స్ట్రీట్ వెండార్స్) సంఖ్య, వారికి లభిస్తున్న పీఎం స్వానిధి పథకం ప్రయోజనాలపై కూడా సమీక్ష జరిగింది. ఇప్పటివరకు 2,986 మంది లబ్ధిదారులకు ?58 లక్షల రుణాలు మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. తృప్తి కాంటీన్, ఫుడ్



ప్రాసెసింగ్ యూనిట్ల పురోగతిని కూడా మంత్రి పరిశీలించారు. పేదలకు తక్కువ ధరలో పోషకాహార భోజనం అందించే తృప్తి కాంటీన్ పథకాన్ని వేగవంతంగా విస్తరించాలని సూచించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి తప్పనిసరిగా జరిగేలా కృషి చేయాలి. సమగ్ర అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ సంకల్పం మాత్రమే కాకుండా ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత ముఖ్యమైంది. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ధర్మవరం పట్టణం ఆర్థికపరంగా, సామాజికపరంగా కొత్త దశకు చేరుకుంటోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ప్రాజెక్టు డైరెక్టర్ మెప్మా పద్మావతి, టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ విజయభాస్కర్, సి.ఎం.ఎం లక్ష్మీనారాయణ, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏదుల్లగూడెం రైల్వే బ్రిడ్జి వరదతో నిండకుండా ప్రత్యామ్నాయ చర్యల్ని చేపట్టాలి

## -స్థానిక ఎమ్మెల్యే రైల్వే బ్రిడ్జిని పరిశీలించాలి : సిపిఎం

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఏదుల్లగూడెం ప్రొద్దుటూరు గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్న రైల్వే బ్రిడ్జిలో వరద చేరకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి నిల్వ ఉన్న నీటిని వెంటనే తొలగించాలని, చిన్న వాహనదారులకు మరియు కాలినడకన వెళ్లేందుకు ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసిన అండర్ పాస్ బ్రిడ్జిలో పేరుకుపోయిన మట్టిని వెంటనే తొలగించి సిసి రోడ్డు నిర్మాణం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని ఏదుళ్ళగూడెం గ్రామంలో రైల్వే ట్రాక్ కింద ఉన్న రైల్వే బ్రిడ్జి పూర్తిగా నీటితో నిండిపోవడం వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి ధర్నానిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఏదుల్లగూడెం గ్రామాల ప్రజలు కొద్దిపాటి వర్షం వచ్చిన జలదిగ్బంధంలో చిక్కుకు పోతున్నారని అన్నారు,ఒకవైపు ప్రొద్దుటూరు నుండి వర్కట్పల్లికి వెళ్లే దారిలో మూసిపై హై లెవెల్ బ్రిడ్జి లేకపోవడంతో ఏదుళ్ళగూడెం గ్రామం మీదుగా వెళ్లేందుకు ప్రయత్నిస్తే రైల్వే బ్రిడ్జిలో పూర్తిగా వరద నీరు చేరి బయటికి వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు.దీనికి ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసిన అండర్పాస్ బ్రిడ్జి పూర్తిగా మట్టితో నిండిపోయి వాహనాలు వెళ్లే పరిస్థితి లేదని దీంతో రెండు గ్రామాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని మరొకవైపు మట్టిని తొలగించమని అనేకసార్లు రైల్వే కాంట్రాక్టర్ కు చెప్పిన నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని స్థానిక భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి వెంటనే రైల్వే బ్రిడ్జిని సందర్శించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ప్రజలకు ఇబ్బంది



జరగకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం,మండల నాయకులు ఏలే కృష్ణ, భూమి బాలశంకర్, సిఐటియు మండల నాయకులు కొండే నరసింహ,చేగురి నగేష్,బొడ్డు శంకర్, పెద్దబోయిన భీమరాజు,పల్సం శ్రీకాంత్,బాల నరసింహలతోపాటు ఇరు గ్రామాలకు చెందిన గ్రామస్తులు మహిళలు యువకులు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి 18వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మంగపేట, మండల రిపోర్టర్ – తులసి (శుభోదయం న్యూస్ ): ములుగు జిల్లా మంగపేట మండలంలో వి హెచ్ పి ఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి లతో 18వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం జరిగింది గురువారం రోజున ఎం ఆర్ పి ఎస్ నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ ఆధ్వర్యంలో వృద్ధుల వితంతుల ఆత్మబంధువు గుండె జబ్బు పిల్లల ప్రాణదాత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగుల పెన్షన్లు రూ.6000కు పెంచాలని మరియు మొత్తం చేయూత పెన్షన్ దారుల పెన్షన్లు రూ 4000 పెంచాలని డిమాండ్ చేస్తూ శ్రీ మంద కృష్ణ మాదిగ నడుపుతున్న మానవీయ ఉద్యమంలో మంగపేట మండలంలో ప్రతి గ్రామంలో చేయూత పెన్షన్ దారుల సమావేశం యాకన్న నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎం ఎస్ పి మంగపేట మండల ఇంచార్జి ఎంపెల్లి రెంకర్ మాదిగ వి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు నర్సింహారావు పాల్గొని మాట్లాడుతూ రేపు అనగా 28/08/2025 18 సంవత్సరాల %ఎ్రూా% వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలి అదే విధంగా సెప్టెంబర్ 9న హైదరాబాద్ లో జరిగే మహా సభకు మంగపేట మండల కేంద్రం నుండి అధిక సంఖ్య లో కదలి రావాలి లిచి రాజకీయ పార్టీ నాయకులు వికలాంగుల గురించి మాట్లాడడం లేదు పద్మ శ్రీ అవార్డు మాన్య శ్రీ



మంద కృష్ణ మాదిగ అన్న మాట్లాడుతున్నారు ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ %ఎ్రూా% మండల అధ్యక్షులు ఈశ్వర్ రాజేశ్వరావు నర్సింహారావు లక్ష్మయ్య వెంకటేష్ దుర్గం నర్సింహారావు నర్సింహారెడ్డి మరియు చేయూత పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో వేపమాను యువరాజ్

వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా డక్కిలి మండలం డి.వడ్డిపల్లి పంచాయితీ.రాష్ట్రంలో కూటమి ప్రభుతం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ఇచ్చిన మాట తప్పదని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని టీడీపీ యువనాయకుడు, వేపమాను యువరాజు అన్నారు. గురువారం డి.వడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు ఆయన స్మార్ట్ రేషన్ కార్డులనుపంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు



ఇచ్చిన హామీలన్నింటిని కూటమి ప్రభుత్వంతుచాతప్పకుండా నెరవేరుస్తోందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మెగా డీఎస్సీ, రైతులకు పెట్టుబడి సాయం పథకాలు అమలు చేసింది అందజేసిందన్నారు .ఇక స్మార్ట్ రేషన్ కార్డులను గుర్తింపుకార్డుగా కూడా ఉపయోగించుకోవచ్చన్నారు. ఇది ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేయనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ అపర్ణ, గ్రామ మహిళా పోలీస్ సుగుణ, అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్రీను,రేషన్ డీలర్ సుబ్బమ్మ,టీడీపీ నాయకులు తిరుపతి ఈశ్వరయ్య, బసవయ్య గారి సుధాకర్, మోకాలు శివరాజు తదితరులు పాల్గొన్నారు

# పొలంబడి కార్యక్రమం




దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్) ప్రకాశం జిల్లా దోర్నాల మండలం :28.08.2025 న దోర్నాల మండలం లోని నల్లగుంట్ల గ్రామం లో వ్యవసాయ శాఖ వారు %ఉూా% పొలం బడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో సహాయ వ్యవసాయ సంచాలకులు, యర్రగొండపాలెం వారు శ్రీ %జు%. వెంకట రమణ గారు పాల్గొని మట్టి నమూనా సేకరణ, మట్టి పరీక్ష ల ఆధారంగా ఎరువుల యాజమాన్యం గురించి, భూసారా పరి సంరక్షణ పథకం కింద ఉచితంగా భూసారా పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి పాల్గొని ఈ పొలం బడి కార్యక్రమం తక్కవ పెట్టుబడి తో అధిక దిగుబడి సాధించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో %జబు% మాధురి, రైతులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ శాఖ నందు నాలుగవ తరగతి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి

నంద్యాల ప్రతినిధి – సుధాకర్ (శుభోదయం న్యూస్ ):

కర్నూలు జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ నందు విధులు నిర్వహిస్తున్న నాలుగవ తరగతి ఉద్యోగులకు సీనియార్టీ జాబితా సిద్ధం చేసి పదోన్నతులు కల్పించాలని ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ జి రాముడు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం వారు సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రాధికను కలిసి నాలుగో తరగతి ఉద్యోగులకు సీనియార్టీ జాబితాను సిద్ధం చేసి తక్షణమే పదోన్నతులు ఇవ్వాలని కోరినట్లు వారు తెలిపారు అందుకు



సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ స్పందిస్తూ సాంఘిక సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వానికి మన డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకురావాలని అన్నారు అని పిల్లలకు మంచి సర్వీస్ అందిస్తూ, మంచి ప్రవర్తనతో ప్రజలతో మెలగాలని అన్నారని తెలిపారు. గత 15 సంవత్సరాలు నుండి ప్రజలకు పిల్లలకు మంచి సర్వీస్ అందిస్తూ ఉన్నామని ఇకనుండి కూడా అదే నిబద్ధతతో ఉంటామని తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివశంకర్, నాయక్ ధనుంజయ, రాజు,మల్లేష్,శంకర్,మద్దిలేటి,నిఖిల్.తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట్ అంబేద్కర్ నగర్ గణనాథునికి పూజ నిర్వహించిన.... కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), ఆగస్టు 28: మూసాపేట్ శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్ కర్క మహేష్, రమేష్ పాటిల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్కనాగరాజు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్కడాకయ్య, కర్కరవీందర్,కర్క శ్రీకాంత్, భరత్,కర్కబిట్టు, కర్కలోహిత్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.



# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రెండు మూడు రోజులు ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## కోలా నవీన్ కుమార్ అంబేద్కర్ విద్యార్థి యువజన సమైక్య సంఘం అధ్యక్షులు

కొనిజర్ల, ఆగస్టు28,(శుభోదయం న్యూస్): రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల వైరా నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అంబేద్కర్ విద్యార్థి యువజన సమైక్య సంఘం అధ్యక్షులు కోలా నవీన్ కుమార్ ప్రజలకు కోరారు పురాతన ఇళ్లలో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు నదులు, వాగులు లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు వంటి ప్రాంతాలకు వెళ్ళకూడదు అని సూచించారు అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని,ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని ముఖ్యంగా రైతన్నలు జర భద్రం ఉండాలన్నారు రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ తడి చేతులతో తాకకకూడదు అన్నారు నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాలను ముట్టుకో రాదన్నారు ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని వైద్య శాఖలో అత్యవసర సేవల కొరకు సిద్ధంగా ఉండాలన్నారు ప్రజలు మంచినీటిని కాచి వడపట్టి తాగాలన్నారు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విష జ్వరాలు తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు

సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేసి అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలన్నారు ప్రభుత్వాన్ని కోరారు భారీ వర్షాల కారణంగా నష్టపోయిన పంటలకు పూర్తి సర్వే చేసి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.



# వర్షాకాలంలో పిల్లలు జాగ్రత్త విష జ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## - ప్రముఖ పిల్లల వైద్యులు కూరపాటి ప్రదీప్ కుమార్



కొనిజర్ల, ఆగస్టు28, రిపోర్టర్ నవీన్ (శుభోదయం న్యూస్): రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ఖమ్మం జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు వల్ల పిల్లల్లో విష జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నందున ప్రజలు వారి ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విష జ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు పిల్లలకు సీజనల్ వ్యాధులు వస్తుంటాయని అన్నారు పిల్లల ఆరోగ్యం పై తల్లిదండ్రులు డాక్టర్ల సలహాలు మేరకు మందులు వాడుకోవాలని అన్నారు వర్షాకాలంలో పిల్లలను బయటకు రానీయకుండా చూసుకోవాలని అన్నారు జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని కోరారు నదుల,వంకలు, లోతట్టు ప్రాంతాల వైపు వెళ్లకుండా ఉండాలన్నారు ముఖ్యంగా రైతులు చాలా జాగ్రత్తగా ఉండాలని పొలాల వద్ద కరెంటు మోటార్లను,స్తంభాలను తడిచేతులతో ముట్టుకోవద్దన్నారు విష జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నందున ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# రామాయంపేట వరద ప్రాంతాలలో పర్యటించిన మంత్రి దామోదర రాజనర్సింహ

రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 28:- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రామాయంపేట పట్టణం జలదిగ్బంధంలో చిక్కుకున్న విషయం తెలుసుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ,మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కామారెడ్డి ప్రధాన రహదారిపై పాత హైవే పెట్రోల్ బంక్ దగ్గర వరద ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రాంతాలలో పర్యటించి పరిశీలించారు.పట్టణంలోని బీసీ కాలనీ,అక్కల బస్తీ వరద ఉధృతి ప్రాంతాలను మైనంపల్లి హనుమంతరావు పరిశీలించారు.అక్కడ నుండి నిజాంపేట మండలం పరిధిలోని నందిగామ వద్ద భారీ వర్షాలకు కూలిపోయిన బ్రిడ్జిని మంత్రి వారు పరిశీలించి నూతనంగా బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వరద ఉధృతికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంతాలకు ఎవరు వెళ్లకూడదన్నారు.ఈ వర్షాలకు ప్రజలు ఎవరు భయపడవద్దని ధైర్యంగా ఉండాలన్నారు.వర్షాలకు నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు జిల్లా అధికారులను మండలాధికారులను పోలీసుల సహాయం కోసం వెంటనే వారికి 100 నెంబర్ కు సమాచారం అందించాలన్నారు.ఆయన వెంట టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత రావు,అమరసేనా రెడ్డి రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల పరిస్థితిని తెలుసుకున్న ఎంపీ రఘునందన్ రావు



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 28:- మెదక్ జిల్లా రామాయంపేటలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఎస్సీ మహిళా డిగ్రీ కళాశాల చుట్టూ వరద నీరు ఉధృతంగా చేరి విద్యార్థులు హాస్టల్ లో చిక్కుకున్న విషయాన్ని తెలుసుకున్న మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు గురువారం రోజు డిగ్రీ కళాశాలను సందర్శించి,విద్యార్థుల పరిస్థితులు బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు.హాస్టల్లో నూతనంగా బోరు మోటర్ బిగించేందుకు ఎంపీ కోటా కింద మంజూరు చేస్తానని హామీచ్చారు.హాస్టల్ విద్యార్థులను రెవెన్యూ అధికారులు పోలీసులు పట్టణ యువకులు సహాయచర్యల్లో పాల్గొని వారిని రక్షించినందుకు అభినందనలు తెలిపారు.కామారెడ్డి రోడ్డులో ఉన్న పాత పెట్రోల్ బంక్ దగ్గర వరద నీరు ప్రవహిస్తున్న పరిసర ప్రాంతాలను పరిశీలించారు.అక్కడ నుండి నందిగామ వద్ద వరద ఉధృతికి కూలిన బ్రిడ్జిని పరిశీలించించారు.వరద ఉధృతి పరిస్థితిని మండల అధికారులను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరదృతి ప్రవహిస్తున్న లోతట్టు ప్రాంతాలలో ప్రజలు నివసించకుండా సురక్షిత ప్రాంతాలలో నివసించాలన్నారు.ఆయన వెంట పట్టణ అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి జిల్లా అధ్యక్షులు బాలరాజ్ మల్లేష్ గౌడ్ మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నమైన శ్రీనివాస్ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్ జిల్లా నాయకులు వెలుముల సిద్దరాములు శంకర్ గౌడ్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం ప్రశాంత్ గౌడ్ పట్టణ ఉపాధ్యక్షుడు జొన్నల భరత్ భాసం అనిల్ కడెం సిద్దార్థ లావణ్య కటిక కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# విజన్ ఎల్ఎల్ఎమ్స్ అండ్ రియల్ టైమ్ యూజ్ కేసెస్ పై అతిథి ఉపన్యాసం

హైదరాబాద్, (శుభోదయం న్యూస్): సీబీఐటీ హైదరాబాద్ లోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం, వి-మేధా క్లబ్ ఆధ్వర్యంలో "విజన్ ఎల్ఎల్ఎమ్స్ అండ్ రియల్ టైమ్ యూజ్ కేసెస్" పై ప్రత్యేక అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా రైలు పరిశ్రమలో పరిశోధన అంశాలు %-% ఆలోచనలు, ధోరణులు, అవకాశాలు మరియు జెన్ ఎ ఐ వినియోగాలు పై దృష్టి సారించబడింది. ఈ సదస్సులో హిటాచీ రైల్, బెర్లిన్, జర్మనీ డిజిటల్ సెంటర్ హెడ్ శ్రీ విజయభాస్కర్ అదుసుమల్లి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు.

ఈ సందర్భంలో ఐటీ విభాగ ప్రొఫెసర్ మరియు వి-మేధా క్లబ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డా. రామకృష్ణ కొలికిపోగు, క్లబ్ యొక్క విజన్, మిషన్లను పరిచయం చేస్తూ, విద్యార్థులలో నేర్చుకునే ఆసక్తి, కలిసికట్టుగా పనిచేయడం, మరియు సమాజ ప్రయోజనం కోసం ఎ ఐ ని నైతికంగా వినియోగించే విధానాలను ప్రోత్సహించడం లో వి-మేధా పాత్రను వివరించారు. అనంతరం 2025%-%26 విద్యా సంవత్సరానికి వి-మేధా కొత్త ఎగ్జిక్యూటివ్ కమిటీని ప్రకటించారు:

ప్రెసిడెంట్ %-% శ్రీ మహమ్మద్ అబ్దుల్ రఫే సాజిద్ (ఐటీ)

వైస్ ప్రెసిడెంట్ %-% శ్రీ శశిధర్ (ఐటీ)

జనరల్ సెక్రటరీ %-% శ్రీ సాయి ప్రకాశ్ (ఐటీ)

జాయింట్ సెక్రటరీ %-% శ్రీమతి హజ్రా సాబా (బయోటెక్)

టెక్నికల్ టీమ్ హెడ్ %-% శ్రీ సాయి మనోజ్ (ఎఐఎమ్ఎల్ )

డిజైన్ టీమ్ హెడ్ %-% శ్రీమతి కీర్తి (ఎఐఎమ్ఎల్ )ఈవెంట్స్ %డ% పిఆర్ హెడ్ %-% శ్రీమతి వైష్ణవి (కెమికల్ ఇంజనీరింగ్)కొత్త కమిటీ ఆధ్వర్యంలో "ఎఐ ఫర్ సోషల్ గుడ్ " అనే థీమ్తో వర్క్షాప్లు, ప్రాజెక్టులు, అవుట్రీచ్ కార్యక్రమాలు చేపట్టి, విద్యార్థుల్లో పరిశోధన మరియు ఆవిష్కరణలపై ప్రేరణ కలిగించేలా పలు చర్యలు తీసుకోనున్నారు.అతిథి ప్రసంగంలో శ్రీ విజయభాస్కర్ అదుసుమల్లి, రైలు పరిశ్రమలో ప్రిడిక్టివ్ మెయింటెనెన్స్, ప్రయాణికుల భద్రత, ఎనర్జీ ఆప్టిమైజేషన్, ఆపరేషన్ల ఆటోమేషన్ వంటి అభివృద్ధి చెందుతున్న పరిశోధన రంగాలపై లోతైన అవగాహన కల్పించారు. అలాగే, జనరేటివ్ ఎఐ వినియోగాలు %-% రియల్ టైమ్ వీడియో అనలిటిక్స్, ఇంటెలిజెంట్ షెడ్యూలింగ్, కస్టమర్ అనుభవాల వ్యక్తీకరణ, ట్రాన్స్పోర్టేషన్ నెట్వర్క్లలో డిసిషన్ సపోర్ట్ సిస్టమ్స్ వంటి అంశాలపై తన అనుభవాన్ని పంచుకున్నారు. ఈ ప్రసంగం విద్యార్థుల్లో పరిశోధనాత్మక ఆలోచనలను పెంపొందించడంతో పాటు, పరిశ్రమలు మరియు సమాజానికి ఉపయోగపడే ఎఐ ఆధారిత పరిష్కారాల రూపకల్పన పై దృష్టి సారించేందుకు ప్రేరేపించింది. కార్యక్రమం ప్రారంభంలో ఐటీ విభాగాధిపతి డా. ఎం. వేణుగోపాల చారి సభను ఉద్దేశించి స్వాగతం పలికారు. కొత్త వి-మేధా కమిటీని అభినందించి, ముఖ్య అతిథి ఆహ్వానాన్ని స్వీకరించి, తన అనుభవాన్ని పంచుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమానికి సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు ప్రొ. ఎన్. రామా దేవి, డా. టి. సత్యనారాయణ మూర్తి, డా. ఎన్. సుధాకర్ యాదవ్, శ్రీ వై. చంద్రశేఖర్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు. చివరిగా, ఐటీ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ శ్రీ కె. గంగాధర్ రావు, వోటాఫ్ థ్యాంక్స్ అందిస్తూ ముఖ్య అతిథి, ప్రిన్సిపల్ ప్రొ. సి. వి. నరసింహులు, వైస్ ప్రిన్సిపల్స్ ప్రొ. కె. కృష్ణ వేని, ప్రొ. పి. వి. రవీందర్ రెడ్డి, ప్రొ. బి. లింగారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు మరియు నిర్వాహక బృందంకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సదస్సు విద్యార్థులు, అధ్యాపకులలో పరిశోధన ఆధారిత కెరీర్లపై అవగాహన పెంపొందించడంతో పాటు, కొత్త సాంకేతికతలతో కూడిన పరిష్కారాల రూపకల్పనకు ప్రేరణనిచ్చింది.

# వరద ఉధృతి పంట నష్టంపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్ నగేష్



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 28:- మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో వరద ఉధృతి, పంట నష్టంపై గురువారం నాడు మండల తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సందర్శించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన రామాయంపేట మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా వరదల వల్ల ప్రజలకు కలిగిన నష్టాలను మరియు పంట నష్టం పూర్తి స్థాయి సమాచారాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో మండల తహసిల్దార్ రజనీకుమారి,మండల ఎంపీడీవో శాజిలోద్దీన్,మండల వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ ఆర్ఐ గౌస్ మొయినుద్దీన్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కమలాపురం ఎర్ర వాగు బాధితులకు నిత్యవసర పంపిణీ

మంగపేట,మండల రిపోర్టర్- తులసి( శుభోదయం న్యూస్ ):మంగపేట మండలం లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కమలాపురం ఎర్ర వాగు ఉప్పొంగడంతో ఇందిరా కాలనీ భగత్ సింగ్ కాలనీ నీట మునిగిన వరద బాధి తులకు స్మైల్ ఆరేస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వారు 30 మందికి నిత్యవసర వస్తువులను టార్పాలీల ను పంపిణీ చేశారు. ఈ సహాయ చర్యలో అమెజాన్ సంస్థ అత్యవసర సరుకులు బియ్యం పప్పులు, పిండి టార్పాలు దోమతెరలు సబ్బులు స్మైల్ ఆరేస్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఫౌండేషన్ డైరెక్టర్ సుధామనూ దు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో అకాల వర్షాలు కురవడం తో నీట మునిగిన 300 మందికి పంపిణీ చేయడం జరిగిందని వెంకటాపురం పల్లె వంచ వాగు లక్ష్మీదేవి కాలనీ కమలాపురం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు.ఈ కార్య క్రమంలో డైరెక్టర్ సుధ మనుదు, ప్రోగ్రాం మేనేజర్ సైలెస్ పాల్ కెవిన్ ప్రవీణ్,సంఖ్యపురం జోయల్,బాధితులు పాల్గొన్నారు.



# రాకపోకలకు అంతరాయం కలగకుండా రెవెన్యూ అధికారులు చర్యలు

రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 28:- మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో భారీ వర్షాల వల్ల ప్రధాన రహదారుల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి జనజీవనం ఎక్కడికక్కడే స్తంభించిపోయిన విషయం పాఠకులకు తెలిసిందే.ఈ నేపథ్యంలో మండల తహసిల్దార్ రజనీకుమారి ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు గురువారం నాడు అప్రమత్తమై ప్రజలు రాకపోకలు ఎలా కొనసాగిస్తున్నారన్న విషయంలో ప్రధాన రహదారుల వద్ద పూర్తిస్థాయిలో నీటి మట్టాన్ని పరిశీలిస్తూ ప్రజల రాకపోకలకు వాహనాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఆర్ఐ గౌస్ మొయినుద్దీన్ రూరల్ ఆర్ఐ గోపి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

